Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, ఆగస్టు 23, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

### ఉపరాష్ట్రపతి ఎన్నికకు ముఖాముఖి పోరు.. పూర్తయిన నామినేషన్ల పరిశీలన

న్యూఢిల్లీ: దేశ 17వ ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9వ తేదీన జరిగే ఎన్నిక బరిలో అధికార ఎన్‌డీయే బలపరిచిన సీపీ రాధాకృష్ణన్, ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి బి.సుదర్శన్ రెడ్డి మిగిలారు. ఈ ఇద్దరు అభ్యర్థులు అందజేసిన నాలుగేసి సెట్ల నామినేషన్ పత్రాలు సరిగ్గా ఉన్నాయని ఈ ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్న రాజ్యసభ సెక్రటరీ జనరల్ తెలిపారు. వీటిని అంగీకరించామని చెప్పారు. శుక్రవారంతో నామినేషన్ల పరిశీలనకు గడువు ముగియడంతో, దక్షిణాదికే చెందిన ఇద్దరు అభ్యర్థుల మధ్య ద్విముఖ పోటీ ఖరారైనట్లయింది.




## నేటి అధికార కాంగ్రెస్ పార్టీ కీలక భేటీ

**నేటి అధికార కాంగ్రెస్ పార్టీ కీలక భేటీలో నిర్ణయం**

**'స్థానిక' ఎన్నికలు, 42 శాతం రిజర్వేషన్లపై చర్చ**


**జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, ఓటు చోరీ, యూరియా అంశాలపై కూడా...**

**మరోమారు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరే అవకాశం**

**రాజకీయ వ్యవహారాల కమిటీతో పాటు పీసీసీ సలహా కమిటీ సమావేశం కూడా**

హైదరాబాద్: అధికార కాంగ్రెస్ పార్టీ శనివారం కీలక భేటీ నిర్వహించనుంది. స్థానిక ఎన్నికల అంశంలో నిర్ణయం తీసుకునేందుకు వీలుగా టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీతోపాటు సలహాకమిటీ సమావేశాన్ని కూడా సంయుక్తంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ నేపథ్యంలో సాయంత్రం 5 గంటలకు గాంధీభవన్‌లో జరగనున్న ఈ కీలక సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ విషయంలో పార్టీపరంగా ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై నిర్ణయం తీసుకొని

(మిగతా 2వ పేజీలో)




## 25న రాష్ట్ర కేబినెట్ భేటీ

**స్థానిక సంస్థల ఎన్నికల తేదీలు ఖరారు చేసే అవకాశం**

**అసెంబ్లీ వర్షాకాల సమావేశాల నిర్వహణపైనా నిర్ణయం**

**కాళేశ్వరం కమిషన్, పంట నష్టపరిహారంపై నిర్ణయం తీసుకొనే అవకాశం**

**ఈ నెల 29 నుంచి లేదా సెప్టెంబర్ మొదటి వారంలో అసెంబ్లీ భేటీ?**

హైదరాబాద్: రాష్ట్ర కేబినెట్ సమావేశం ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 2 గంటల కు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్ని కలు, అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, కాళేశ్వరం కమిషన్ నివే దిక తదితర అంశాలపై ప్రధానంగా చర్చ జరగనుంది. అదేవిధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల జరిగిన నష్టంపై చర్చించి, పంటలు కోల్పోయిన రైతులకు పరిహారం అందించే విషయంపై నిర్ణ యం తీసుకోనున్నట్లు తెలిసింది. యూరియా కొరతపై కూడా చర్చించనున్నట్లు సమా చారం. ముఖ్యంగా హైకోర్టు తీర్పు మేరకు వచ్చే నెలాఖరు నాటికి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నందున..

(మిగతా 2వ పేజీలో)



## నేరగాళ్లు జైలు నుంచి పరిపాలించాలా?

**ఊచలు లెక్కిస్తూ ఫైళ్లపై సంతకాలు చేస్తున్నారంటే మనం చింతించాలి**

**చొరబాటుదార్లపై చర్యలు తీసుకుంటే మీకు ఉలుకెందుకు?**

**ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ ఆగ్రహం**

**బిహార్, బెంగాల్‌లో పర్యటించిన ప్రధాని**



గయాజీ: అవినీతికి పాల్పడి జైలుపాలైన ప్రజాప్రతినిధులను పదవుల నుంచి తప్పించడానికి చట్టం తీసుకొస్తామంటే ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశ్నించారు. అధికారం వెలగబెడుతున్న వ్యక్తులు జైలుకెళ్లి, అక్కడి నుంచే పరిపాలన సాగిస్తున్న పరిస్థితులు చూసి మనం నిజంగా బాధపడాలని అన్నారు. ఒకవైపు ఊచలు లెక్కిస్తూ మరోవైపు ఫైళ్లపై సంతకాలు చేస్తున్నారంటే మనం చింతించాలని చెప్పారు. అలాంటి వ్యక్తులు(ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ) రాజ్యాంగ విలువలను హేళన చేస్తున్నారని ధ్వజమెత్తారు. నేరగాళ్లు జైలు నుంచే పరిపాలన చేస్తామంటే మనం చూస్తూ ఉండిపోవాలా? అని నిలదీశారు. 11 ఏళ్ల మా పాలనలో ఎలాంటి అవినీతి మరక లేదని గర్వంగా చెబుతున్నామని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ సర్కార్ పాలనలో ఎన్నో కుంభకోణాలు జరిగాయని, బిహార్‌లో ఆర్జేడీ అవినీతి బాగోతాలు ప్రతి ఒక్కరికీ తెలుసని చెప్పారు. అందుకే అవినీతి ముఖ్యమంత్రులు వరుసగా 30 రోజులు జైల్లో ఉంటే పదవి నుంచే తొలగించేలా చట్టం తీసుకురావాలని నిర్ణయించామని, ప్రధానమంత్రి సైతం వరుసగా 30 రోజులు జైల్లో ఉంటే పదవి నుంచి దిగిపోవాల్సిందేనని స్పష్టంచేశారు. ఒక సాధారణ ప్రభుత్వ ఉద్యోగి ఏదైనా తప్పుచేసి 50 గంటలు జైల్లో ఉంటే పోస్టు నుంచి తొలగిస్తారని, మరి ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మంత్రులను ఎందుకు వదిలిపెట్టాలి? అని ప్రశ్నించారు. తాము తీసుకొస్తున్న కఠినమైన చట్టాన్ని కాంగ్రెస్, ఆర్జేడీ సహా ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని, చేసిన పాపాలకు శిక్ష పడుతుందని భయపడుతున్నాయని విమర్శించారు. నేరగాళ్లు ఉండాల్సింది జైల్లోనే తప్ప పదవుల్లో కాదన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీలు అధికారంలో ఉన్నప్పుడు జనం సొమ్ముతో బొజ్జలు నింపుకున్నాయని నిప్పులు చెరిగారు. ప్రధాని మోదీ శుక్రవారం బిహార్, పశ్చిమ బెంగాల్‌లో పర్యటించారు. బిహార్‌లోని గయాజీ జిల్లాలో రూ.13,000 కోట్ల

(మిగతా 2వ పేజీలో)

## సురవరం సుధాకర్‌రెడ్డి కన్నుమూత

**వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో తుదిశ్వాస విడిచిన సీపీఐ అగ్రనేత**

**విద్యార్థి దశ నుంచే వామపక్ష ఉద్యమాలతో అనుబంధం**

**పార్టీలో వివిధ హోదాల్లో సేవలు.. ప్రధాన కార్యదర్శిగానూ బాధ్యతలు**

**సురవరం మృతిపై సీఎం రేవంత్, కేసీఆర్, పలువురు ప్రముఖులు, పార్టీ నేతల సంతాపం**

హైదరాబాద్ : కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) అగ్రనేత సురవరం సుధాకర్‌రెడ్డి(83) శుక్రవారం రాత్రి కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతోసుధాకర్‌రెడ్డి మరణించినట్లు కుటుంబసభ్యులు, పార్టీ నాయకులు తెలిపారు. ఆయనకు భార్య విజయలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు. సుధాకర్‌రెడ్డి గతంలో పార్టీలో అత్యున్నత పదవి అయిన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. నల్లగొండ నుంచి రెండుసార్లు ఎంపీగా విజయం సాధించారు. సురవరం మృతిపై

(మిగతా 2వ పేజీలో)





## సమాజం సిగ్గుతో తలదించుకోవాలి

**'కేబుల్' విద్యుదాఘాత మరణాలపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు**

**పుట్టిన రోజునే తండ్రి చితికి కొడుకు నిప్పుపెట్టాల్సిన పరిస్థితా?**

**దీనికి బాధ్యులెవరో ప్రభుత్వం చెప్పాలి.. అనుమతిలేని కేబుళ్లను తొలగించాల్సిందే**

**ఎయిర్‌టెల్ పిటిషన్‌పై జస్టిస్ నగేశ్ భీమపాక ఆదేశం**

హైదరాబాద్: పుట్టిన రోజునే తండ్రికి కొడుకు తలకొరివి పెట్టాల్సిన పరిస్థితి చోటుచేసుకున్నందుకు సమాజం సిగ్గుతో తలదించుకోవాలని హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. తల్లిదండ్రులతో కేక్ కట్ చేయాల్సిన తొమ్మిదేళ్ల బాలుడు కన్నీటిపర్యంతం కావడం తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేసింది. బాలుడి హృదయం పగిలిపోయిందని.. దీనికి బాధ్యులెవరో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రతి ఒక్కరూ దీనికి బాధ్యత వహించాల్సిందేనని అభిప్రాయపడింది. వైర్లతో విద్యుత్ స్తంభాలు, మామూళ్లతో కొందరి జేబులు బరువెక్కి కిందకు వంగుతున్నాయని చురకలంటించింది. అనుమతి లేని కేబుళ్లను వెంటనే

(మిగతా 2వ పేజీలో)

## వీడిన మిస్టరీ..

**కూకట్‌పల్లి బాలిక హత్య కేసులో వెలుగులోకి సంచలన విషయాలు**

**పక్క భవనంలో చోరీ కోసం స్కెచ్చేసిన టెన్త్ కుర్రాడు**

**చోరీ అనంతరం గ్యాస్ లీక్ చేసి ఆ ఇంటికి నిప్పంటించాలని కుట్ర**

**దొంగతనం చేస్తుండగా బాలిక చూడటంతో పట్టుబడిపోతానన్న భయంతో హత్య**

**వెంట తెచ్చుకున్న కత్తితో సుమారు 20 సార్లు పొడిచి ఇంట్లోకి పరార్**

**బాలిక తండ్రిపైనే అనుమానం వచ్చేలా పోలీసులను తప్పుదోవ పట్టించిన వైనం**



హైదరాబాద్/మూసాపేట: ఆ బాలుడికి క్రికెట్ బ్యాట్‌పై మక్కువ... ఎన్నిసార్లు అడిగినా తల్లిదండ్రులు కొనివ్వలేదు... పక్క భవనంలోని స్నేహితుడి ఇంటి నుంచి ఆ బ్యాట్ చోరీకి స్కెచ్ వేశాడు. ఒకవేళ బ్యాట్ కనిపించకపోతే అందినకాడికి డబ్బు దోచుకొని ఆ సొమ్ముతో బ్యాట్ కొనుక్కుందామనుకున్నాడు. చోరీ అనంతరం ఇంటిని గ్యాస్ లీక్‌తో తగలబెట్టాలని వచ్చీరాని ఆంగ్లంలో ఓ పేపర్‌పై రాసుకొని మరీ కుట్రపన్నాడు. అయితే చోరీ చేస్తుండగా ఆ ఇంటి యజమాని కుమార్తె చూడటంతో తప్పించుకోవడం కోసం ఆమెను దారుణంగా

(మిగతా 2వ పేజీలో)

## 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్








**జనవరి 15లోగా యాదాద్రి జాతికి అంకితం**

## కాళేశ్వరం నివేదికపై స్టే ఇవ్వలేం



# సురవరం సుధాకర్‌రెడ్డి కన్నుమూత

సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మాజీ సీఎం కేసీఆర్, ఏపీ మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, ఇతర నేతలు, ప్రముఖులు సంతాపం ప్రకటించారు. కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### పార్టీ ప్రధాన కార్యదర్శిగా..రెండుసార్లు ఎంపీగా

సుధాకర్‌రెడ్డి 1942 మార్చి 25న ప్రస్తుత నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొండ్రావుపల్లిలో సురవరం వెంకట్రామ్‌రెడ్డి, ఈశ్వరమ్మ దంపతులకు జన్మించారు. అయితే ఆయన సొంతూరు జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలంలోని కంచుపాడు. ప్రాథమిక విద్యాభ్యాసం అనంతరం కర్నూలు జిల్లాలోని ఉస్మానియా కళాశాలలో బీఏ చదివారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాలలో ఎల్‌ఎల్‌బీ పూర్తి చేశారు. విద్యార్థి దశ నుంచే వామపక్ష ఉద్యమాలతో అనుబంధమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. సీపీఐ అనుబంధ ఆల్ ఇండియా విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నుంచి ఆయన ప్రస్థానం మొదలైంది. కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియాలో క్రమంగా ఎదుగుతూ ప్రధాన కార్యదర్శి కూడా అయ్యారు. అంతకుముందు 1966లో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి, 1970లో జాతీయ అధ్యక్షుడిగా ఉన్నారు. 1972లో ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1971లో సీపీఐ జాతీయ కమిటీ సభ్యుడిగా.. 1974 నుంచి 1984 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1984, 1990లలో నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 1994లోనూ కర్నూలులోని డోన్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డిపై పోటీ చేసి ఓడిపోయారు. అయితే 1998 (12వ లోక్‌సభ), 2004 (14 లోక్‌సభ)లో నల్లగొండ పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా విజయం సాధించారు. ఈ క్రమంలో సీపీఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2007లో హైదరాబాద్‌లో జరిగిన పార్టీ జాతీయ సమావేశాల్లో ఉప ప్రధాన కార్యదర్శిగా, 2012లో పాట్నాలో జరిగిన జాతీయ సమావేశాల్లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత కూడా ఆయననే ప్రధాన కార్యదర్శిగా పార్టీ ఎన్నుకుంది. ఈ నేపథ్యంలో 2012 నుంచి 2019 వరకు ఆ పదవిలో కొనసాగారు. 2004లో ఎంపీగా ఎన్నికైన తర్వాత పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ (కార్మిక) చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

### మహబూబ్‌నగర్‌లో జననం..నల్లగొండతో అనుబంధం

సురవరం సుధాకర్‌రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జన్మించినా నల్లగొండతో ఆయనకు విడదీయరాని అనుబంధం ఉంది. పార్టీ కార్యక్రమాలైనా, రాజకీయాలైనా నల్లగొండ గడ్డ నుంచే క్రియాశీలంగా వ్యవహరించారు. నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి రెండుసార్లు ఎంపీగా గెలుపొంది సేవలందించారు. ఉద్యమాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంగా అనేక వామపక్ష పోరాట కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 2024 డిసెంబర్‌లో నల్లగొండలో నిర్వహించిన సీపీఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగసభలో పాల్గొన్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ కూడా ఆయన సభలో పాల్గొని మాట్లాడారు. జాతీయ నాయకులతో కలిసి వేదికపై ప్రసంగించారు.

### చిరస్మరణీయుడు సురవరం

సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పట్ల పలువురు ప్రముఖులు సంతాపం ప్రకటించారు. సీపీఐ పార్టీకే, తెలంగాణకు, దేశ వామపక్ష రాజకీయ రంగానికి తీరని లోటు అని పేర్కొన్నారు. కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని సీపీఐ నేతలు నివాళులు అర్పించారు.

### గొప్ప నాయకుడిని కోల్పోయాం: సీఎం రేవంత్

సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సుధాకర్‌రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా ఎదిగిప గొప్ప నాయకుడని, వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారని గుర్తు చేసుకున్నారు. రెండుసార్లు ఎంపీగా గెలిచి దేశ రాజకీయాల్లో తన దైన ముద్ర వేశారని కొనియాడారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు సురవరం మృతి పట్ల సంతాపం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయనతో తనకున్న అనుబంధాన్ని కేసీఆర్ స్మరించుకున్నారు. శోకతప్తులైన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జాతీయ కార్యదర్శి కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర పార్టీ నేతలు చాడ వెంకట్‌రెడ్డి, నర్సింహ, కలవేణ శంకర్, మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితరులు సంతాపం ప్రకటించారు. సుధాకర్‌రెడ్డి మృతిపై రాష్ట్ర కాంగ్రెస్ నేతలు తమ తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు. కమ్యూనిస్టు నాయకుడిగా దేశ రాజకీయాల్లో తనదైన చెరగని ముద్ర వేసిన సుధాకర్ రెడ్డి మరణం రాజకీయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వేర్వేరు ప్రకటనల్లో ఆకాంక్షించారు. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనర్సింహ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు సంతాపం ప్రకటించారు.


# జనవరి 15లోగా యాదాద్రి జాతికి అంకితం

హైదరాబాద్: రానున్న జనవ రి 15 నాటికి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సా మర్థ్యం కలిగిన యాదాద్రి పవర్ ప్లాంట్ ను జా తికి అంకితం చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భ ట్టి విక్రమార్క ప్రకటించారు. 2022 అక్టోబర్‌లో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ పర్యావరణ అనుమతుల పై స్టే ఇవ్వగా దాదాపు రెండు సంవత్సరాల పా టు నాటి పాలకులు యాదాద్రి పవర్ ప్లాంట్ ప నుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని డి ప్యూటీ సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవా రం హైదరాబాద్ ప్రజాభవన్‌లో యాదాద్రి థర్మ ల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ వేలకోట్ల పెట్టుబడి తో ప్రారంభించిన పరిశ్రమ ఒక్కరోజు ఆలస్యమైనా ఆర్థిక భారం తీ వ్రంగా రాష్ట్ర ప్రజలపై పడిందన్నారు. అందరి ఆ శీస్సులతో 2023 డిసెంబర్ 7న ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగా వెనువెంటనే 2024 ఫిబ్రవరిలో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ జరిపించి పర్యావరణ అనుమతులను వెంటనే తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం వివరించారు. ఆనాటి నుంచి రోజువారిగా యాదాద్రి పవర్ ప్రాజెక్టు పనులను పర్యవేక్షణ చేస్తూ, ప్రతి వారం ప్రాజెక్టులో పూర్తి చేయాల్సిన పనులకు క్యాలెండర్ నిర్దేశించి ఆ మేరకు పని చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఆ క్రమంలోనే ఇప్పటికే రెండు యూనిట్లను జాతికి అంకితం చేశామని తెలిపారు. ప్రతివారం నిర్దేశించుకున్న పని పూర్తి కాకపోతే ఎందుకు కాలేదని సంబంధిత అధికారులను, ఇంజనీర్లను ప్రశ్నించి పనిని ముందుకు తీసుకుపోయామని తెలిపారు. వీటితోపాటు పవర్ ప్రాజెక్టుకు బొగ్గు సరఫరా చేసేందుకు రైల్వే లైన్, కార్మికులు అధికారులు ఉండేందుకు టౌన్‌షిప్ ఏర్పాటు ఇవన్నీ నిర్దేశిత సమయాన్ని నిర్ణయించుకుని ముందుకు పోతున్నామని తెలిపారు. బీహెచ్‌ఈఎల్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను సమన్వయం చేసుకుని ముందుకు పోతున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పరిసరాల్లోని గ్రామాల్లో ప్రపంచ స్థాయి విద్యను, కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా సిఎస్ఆర్ నిధుల నుంచి అందజేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. పవర్ ప్లాంట్ పరిసరాల్లోని ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ ను ఏర్పాటు చేస్తామని, స్థానిక ప్రజలు ఇబ్బంది పడకుండా , రహదారులు దెబ్బతినకుండా ప్రత్యేకంగా సిసి రోడ్లు, ఫ్లై ఓవర్లు నిర్మిస్తామని తెలిపారు. రహదారుల నిర్మాణ క్రమంలో భూ సేకరణకు అవసరమైన నిధులను మంజూరు




చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కొద్ది మంది నాయకులు రాష్ట్ర ప్రజలకు భ్రమలు కల్పించారని తెలిపారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్ అని డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వ పెద్దలు సబ్ క్రిటికల్ టెక్నాలజీ తో చేపట్టిన భద్రాద్రి పవర్ యూనిట్ రాష్ట్రానికి గుదిబండగా మారిందన్నారు. దేశంలోనే అత్యున్నత, అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తికి తెలంగాణను కేంద్రంగా చేస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. రాష్ట్రంలోని 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు, 51 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను 17 వేల కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వం ఉచితంగా అర్హులకు అందిస్తుందన్నారు. పేదల పక్షాన ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు వేల కోట్లు చెల్లిస్తుందని వివరించారు. ఓవైపు ఉచిత విద్యుత్ పథకాలు, మరోవైపు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ఎన్ని సవాళ్లు ఉన్నప్పటికీ రెప్పపాటు కూడా విద్యుత్ అంతరాయం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. భూ నిర్వాసితులకు ఇచ్చే ఉద్యోగాలను కంప్యూటర్లో పెడితే వారు డౌన్‌లోడ్ చేసుకుని వెళ్ళిపోతారని, సమావేశం నిర్వహించడం డబ్బులు ఖర్చు చేయడం ఎందుకని 10 సంవత్సరాలుగా ఉద్యోగాలు ఇవ్వలేని వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం విమర్శించారు.

# కాళేశ్వరం నివేదికపై స్టే ఇవ్వలేం



హైదరాబాద్ : కాళేశ్వరం నివేదిక ర ద్దు చేయాలని కోరుతూ హైకో ర్టులో మాజీసిఎం కెసి ఆర్, మాజీ మంత్రి, ఎంఎల్ఎ హరీష్ రావు దాఖ లు చేసిన పిటిషన్‌పై మ ధ్యంతర ఉత్తర్వుల జారీకి ధ ర్మాసనం నిరాక రించింది. దీనిపై కౌం టర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకో ర్టు ఆదేశిస్తూ, తదుప రి విచారణను నాలు గు వారాలకు వాయిదా వేసింది. ఈ పిటిషన్‌పై శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టి స్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మానం విచారణ చేపట్టింది. పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో కెసిఆర్, హరీష్‌రావవుకు హైకోర్టులో నిరాశ ఎ దురైంది.కాళేశ్వరం కమి షన్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చించాకే తదుపరి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్వకేట్ జన రల్ (ఏజీ) సుదర్శన్‌రెడ్డి హైకోర్టుకు శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట బోతున్నట్టు కూడా కోర్టుకు తెలిపారు. హరీష్ రావు తరపు న్యాయవాది సుందరం జోక్యం చేసుకుంటూ, కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ పిటిషన్‌దార్లపై ఎలాంటి చర్యలు తీసుకో వద్దని కోరారు. అంతేకాకుండా జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టడానికి ముందే మీడియాకు ఇచ్చి తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని ఆయన కోర్టుకు తెలిపారు. అలాగే తమ పిటిషన్‌దారులకు 8బి, 8సి కింద నోటీసు ఇవ్వలేదని గుర్తు చేసారు. దీంతో హైకోర్టు న్యాయమూర్తులు జోక్యం చేసుకుని 8బి నోటీస్ కాకుండా సెక్షన్ 5(1) ఎందుకు ఇచ్చారని ప్రభుత్వ తరపు వాదనలు వినిపించిన ఏజీని సూటీగా ప్రశ్నించారు. తాము ఇచ్చిన నోటీస్ 8బి లాంటి నోటీసేని ఏజీ వివరించారు. కెసిఆర్, హరీశ్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని, ఈ నేపథ్యంలో అసెంబ్లీలో ఈ నివేదిక ప్రవేశపెట్టిన తర్వాతే చర్యలు తీసుకుంటామని ఏజీ వెల్లడించారు. ఈ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ప్రభుత్వానికి ఆరు నెలలు గడువు ఉంటుందని ఏజీ వివరించారు.

# 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

రాష్ట్రంలో 1,623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల విడుదలైంది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్‌లో 1,616 పోస్టులు, ఆర్టిసి హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీకి మెడికల్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు(ఎంహెచ్ఎస్ఆర్‌బి) నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ పోస్టులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు గడువు విధించింది. ఈ పోస్టుల భర్తీతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగనున్నాయి. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరురుపడనున్నాయి. ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. వివిధ హెూదాల్లో కలిపి మరో 7 వేల పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. 2322 స్టాఫ్ నర్స్,1284 ల్యాబ్ టెక్నీషియన్, 732 ఫార్మసిస్ట్, 1931 ఎంపీహెచ్ఎస్ ఫీమేల్, 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్, 4 స్పీచ్ పాథాలజిస్ట్, 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేసిన విషయం తెలిసిందే.

# వీడిన మిస్టరీ..

హతమార్చాడు. కూకట్‌పల్లి దయార్‌గూడలో ఈ నెల 18న సహస్ర (11) అనే బాలికను చంపిన పదో తరగతి బాలుడి వ్యవహారమిది. పోలీసులను తప్పుదోవపట్టిస్తూ, ముప్పతిప్ప లు పెట్టిన నిందితుడు.. ఓ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పోలీసులకు ఇచ్చిన సమాచారంతో చిక్కాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఏపీలోని ఒంగోలుకు చెందిన భార్యాభర్తలు తమ కుమారుడితో కలిసి దాదాపు రెండేళ్ల క్రితం హైదరాబాద్ వలసవచ్చి కూకట్‌పల్లి దయార్‌గూడలోని ఓ భవనం నాలుగో అంతస్తులో నివసిస్తున్నారు. భర్త గతంలో చిరుద్యోగం చేసి మానేయగా భార్య కొన్నాళ్ల క్రితం వరకు కిరాణా దుకాణం నిర్వహించి ప్రస్తుతం ప్రైవేట్ ఉద్యోగం చేస్తోంది. స్థానిక పాఠశాలలో పదో తరగతి చదివే వారి కుమారుడు (15) సక్రమంగా బడికి వెళ్లకుండా టీవీ, ఓటీటీల్లో వచ్చే క్రైమ్, హారర్ చిత్రాలు, వెబ్ సిరీస్‌లు, సీరియల్స్ ఎక్కువగా చూసేవాడు. కొన్నాళ్లుగా ధ్రువ్ రాఠీ అనే యూట్యూబర్‌కు చెందిన చానల్ వీక్షిస్తున్నాడు. తమ ఇంటికి ఆనుకొని ఉన్న మూడంతస్తుల భవనంపై ఉన్న పెంట్ హౌస్‌లో సహస్ర అనే బాలిక తన తల్లిదండ్రులు, సోదరుడితో కలిసి సింగిల్ బెడ్రూం ఇంట్లో నివసిస్తోంది. పక్కపక్క భవనాల్లో ఉండటంతోపాటు ఆమె సోదరుడు కూడా బాలుడు చదివే పాఠశాలలోనే చదువుతుండటంతో ఇరు కుటుంబాల మధ్య పరిచయం ఉంది. మార్చిలో జరిగిన సహస్ర పుట్టిన రోజు వేడుకకు సైతం హాజరైన బాలుడు.. ఆమెకు కేక్ కూడా తినిపించాడు.

### క్రికెట్ కిట్ కొనివ్వని కారణంగా...

సహస్ర సోదరుడితోపాటు కాలనీలో ఉండే పిల్లలతో కలిసి బాలుడు తరచూ క్రికెట్ ఆడేవాడు. కొన్నాళ్ల క్రితమే సహస్ర సోదరుడు ఎంఆర్ఎఫ్ కంపెనీకి చెందిన ఓ క్రికెట్ బ్యాట్ కొనుక్కోవడంతో తనకు కూడా క్రికెట్ బ్యాట్ కొనివ్వాలని తల్లిదండ్రుల్ని పలుమార్లు అడిగాడు. వారు కొనకపోవడంతో సహస్ర ఇంట్లో చోరీకి స్కెచ్చేశాడు. తరచూ సహస్ర ఇంటికి వెళ్లి వస్తుండటం వల్ల ఆ ఇంట్లో ఏవి ఎక్కడు న్నాయో తెలిసిన బాలుడు.. ఆ ఇంట్లో ఎవ్వరూ లేనివేళ బ్యాట్ కాజేసి.. ఆపై సాక్ష్యాధారాలు లేకుండా చేసేందుకు గ్యాస్ లీక్ ద్వారా ఇంటికి నిప్పంటించాలని కుట్ర పన్నా డు. ఇందుకోసం వచ్చీరాని ఆంగ్లంలో ఓ పేపర్‌పై రాసుకొని చివర్లో 'మిషన్ డన్' అని రాశాడు.

# నేటి అధికార కాంగ్రెస్ పార్టీ కీలక భేటీ




తమ వైఖరిని అధికారికంగా ప్రకటించనుంది. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లతోపాటు రాష్ట్ర మంత్రులు, రాజకీయ వ్యవహారాలు, సలహా కమిటీ సభ్యులు హాజరుకానున్నారు. గాంధీభవన్ వర్గాల ద్వారా తెలిసిన సమాచారం ప్రకారం ఐదారు కీలకాంశాలపై రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలు చర్చించనున్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించే విషయంలో హైకోర్టు తీర్పు నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యల గురించి నిర్ణయం తీసుకోనున్నారు. దీనికి ముడిపడి ఉన్న బీసీల రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో పార్టీ ఎలాంటి వైఖరి తీసుకోవాలన్న దానిపై కూడా నేతలు చర్చించనున్నారు. అయితే, బీసీలకు రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ వెనక్కి తగ్గేది లేదని, చట్టపరంగా కల్పించలేని పక్షంలో పార్టీపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చే అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. బీసీ రిజర్వేషన్ల విషయంలో తమ చిత్తశుద్ధిని ప్రజలకు వివరించడంతోపాటు ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు అనుసరిస్తున్న ద్వంద్వ, అస్పష్ట వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా మరోమారు అసెంబ్లీని సమావేశపర్చాలని ప్రభుత్వాన్ని కోరే అంశాన్ని కూడా చర్చించనున్నారు. అయితే, ఈ విషయంలో పీఏసీలోని అందరి సభ్యుల అభిప్రాయాలను తీసుకొని, మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకు పార్టీ పరంగా నిర్ణయం తీసుకోవాలని ఇప్పటికే టీపీసీసీ నిర్ణయించింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక, ఏఐసీసీ పిలుపు మేరకు ఓటు చోరీ అంశంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే వ్యూహాలు, పార్టీ సంస్థాగత బలోపేతం, పెండింగ్‌లో ఉన్న గ్రామ, మండల, జిల్లా పార్టీ కమిటీల నియామకం, రాష్ట్రంలో యూరియా కొరత, ప్రతిపక్ష పార్టీల వైఖరి తదితర అంశాలపై కూడా సమావేశంలో చర్చ జరగనుందని సమాచారం.

# 25న రాష్ట్ర కేబినెట్ భేటీ

ఈ ఎన్నికల తేదీలను మంత్రివర్గం ఖరారు చేసే అవ కాశం ఉంది. శనివారం జరిగే కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో వెల్లడయ్యే అభిప్రాయాలకు అనుగుణంగా కేబినెట్‌లో స్థానిక ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తేదీలు కూడా ఈ సమావే శంలోనే ఖరారు కానున్నాయి. ఈ నెల 29 నుంచి లేదంటే సెప్టెంబర్ మొదటి వారంలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సమావేశాలు వారం పాటు నిర్వహిస్తారని, కాళేశ్వరం ప్రాజెక్టు పై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పన అంశాలే ఎజెండాగా సమావేశా లు ఉంటాయని తెలిసింది. ఘోష్ కమిషన్ నివేదికపై తీసుకోవాల్సిన చర్యలు, హైకోర్టులో కౌంటర్ దాఖలుపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి.

# నేరగాళ్లు జైలు నుంచి పరిపాలించాలా?

విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. బెంగాల్ రాజధాని కోల్‌కతాలో మూడు మెట్రో రైలు మార్గాలను ప్రారంభించారు. ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. బహిరంగ సభల్లో ప్రసంగించారు. ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన రాజ్యాంగ(130 సవరణ) బిల్లు%-% 2025తోపాటు బిహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియను పరోక్షంగా సమర్థించారు. వ్యవస్థలో ఉన్న లోపాలను సరి చేస్తున్నామని చెప్పారు. ఇంకా ఆయన ఏం చెప్పారంటే... పహల్గాంలో మన పర్యాటకులను బలి తీసుకున్న ముష్కరులపై ప్రతీకారం తీర్చుకుంటామని బిహార్ గడ్డపైనే ప్రతిజ్ఞ చేసి, నెరవేర్చి చూపించా. ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్ ఉగ్రవాదుల భరతం పట్టాం. ఓట్ల కోసమే విపక్షాల ఆరాటం: దేశంలో జనాభా స్వరూపం మారకుండా చూడాలన్న లక్ష్యంతో అక్రమ వలసదార్లు, చొరబాటుదార్లపై చర్యలు తీసుకుంటే విపక్షాలకు ఉలుకెందుకు? మన దేశానికి వలసదార్లు, చొరబాటుదార్లు అతిపెద్ద ముప్పుగా మారారు. ఈ సమస్య గురించి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించా. కొన్ని రాష్ట్రాల్లో జనాభా స్వరూపమే మారిపోతోంది. స్థానికులు మైనార్టీలుగా మారుతున్నారు. ఇది ఇకపై సాగడానికి వీల్లేదు. అందుకే డెమోగ్రఫీ మిషన్ ప్రారంభించాలని నిర్ణయించాం. కానీ, ఓటుబ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదార్లను కాపాడేందుకు ప్రతిపక్షాలు ఆరాటపడుతున్నాయి. చొరబాట్లను సహించే ప్రసక్తే లేదు: పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ చొరబాటుదార్లను ప్రోత్సహిస్తోంది. కేవలం అధికారం దాహంతో దేశ భద్రతను పణంగా పెడుతోంది. చొరబాటుదార్లను గుర్తించి, వెనక్కి పంపించే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. చొరబాట్లను సహించే ప్రసక్తే లేదు. వారు మన దేశంలో తిష్ట వేస్తామంటే ఒప్పుకోం. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ తదితర పార్టీలు బుజ్జగింపు రాజకీయాలను నమ్ముకుంటున్నాయి. చొరబాటుదార్ల ఓట్లతో ఎన్నికల్లో నెగ్గాలని చూస్తున్నాయి. అక్రమంగా వచ్చినవారంతా దేశం విడిచి వెళ్లిపోవాల్సిందే. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇక ఇంటికి సాగనంపాలి".

# సమాజం సిగ్గుతో తలదించుకోవాలి

తొలగించాలని ఆదేశించింది. అనుమతి ఉన్నా ప్రమాదకరంగా ఉంటే వాటిని కూడా తీసేయాలని స్పష్టం చేసింది. హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లో శ్రీకృష్ణుడి శోభాయాత్ర సందర్భంగా భక్తులు లాగుతున్న రథానికి విద్యుదాఘాతం జరిగి ఐదుగురు మృతి చెందడం, పాతబస్తీలో మరో నలుగురు మృతిచెందిన నేపథ్యంలో విద్యుత్ స్తంభాలపై ప్రమాదకరంగా ఉన్న కేబుల్ వైర్ల తొలగింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం తెలిసిందే. దీన్ని సవాల్‌చేస్తూ భారతీ ఎయిర్‌టెల్ సంస్థ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ నగేశ్ భీమపాక శుక్రవారం మరోసారి విచారణ చేపట్టారు.

### కరెన్సీ నోట్లు మాత్రం కనిపిస్తాయ్..

పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది ఎస్.రవి వాదనలు వినిపిస్తూ అనుమతులు తీసుకున్నాకే స్తంభాల ద్వారా కేబుళ్లు తీసుకున్నామని.. ప్రభుత్వం నోటీసు జారీ చేయకుండా నగరమంతా కేబుళ్లను కట్ చేయడం సరికాదన్నారు. టీజీఎస్పీడీసీఎల్ తరఫున శ్రీధర్‌రెడ్డి వాదిస్తూ నగరంలో దాదాపు 20 లక్షలకుపైగా స్తంభాలుంటే 1.70 లక్షల స్తంభాలపైనే కేబుళ్ల ఏర్పాటుకు అనుమతులున్నాయన్నారు. పరిమితికి మించి కేబుళ్ల వల్ల స్తంభాలు వంగిపోతున్నాయన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ మామూళ్లతో కొందరి జేబులు కూడా బరువెక్కి వంగిపోతున్నాయని వ్యాఖ్యానించారు. అనుమతులున్న కేబుల్ ఏజెన్సీలు అనధికారిక కేబుళ్ల తొలగింపు విషయంలో విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆదేశించారు. స్తంభాలపై అన్ని వైర్లు నల్లగా ఉన్నందున ఏవి అనుమతులున్నవో ఏవి లేనివో గుర్తుపట్టడం కష్టంగా ఉందన్న వాదనను తోసిపుచ్చారు. అనుమతులు తీసుకోని సంస్థలు ఇచ్చిన కరెన్సీ నోట్లు మాత్రం అక్రమార్కులకు బాగా కనిపిస్తాయని చురకంటించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే హక్కు ఎవరికీ లేదన్నారు. ఆరు కుటుంబాలు అనుభవిస్తున్న వేదనకు సమష్టి బాధ్యత వహించాలన్నారు. తదుపరి విచారణను ఈ నెల 25కు వాయిదా వేసింది. ఆలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

# జట్టు స్ఫూర్తి, స్నేహాలను పెంపొందించిన సెలెస్టియా

## గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాదులో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో గురు-శుక్రవారాలలో సెలెస్టియా-2025 పేరిట నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహంగా ముగిశాయి. జట్టు స్ఫూర్తిని, శాశ్వత స్నేహాలను, నూతన విద్యార్థులలో బలమైన అనుబంధాన్ని పెంపొందించాయి. 2025-26 విద్యా సంవత్సరంలో బీటెక్ అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు మరపురాని ప్రారంభాన్నిచ్చాయి.

కొత్త విద్యార్థులు తమ సహచరులతో బంధం ఏర్పరచుకోవడానికి, సీనియర్లతో ఆనందంగా సంభాషించడానికి ముందుకు రావడంతో ఈ వేడుక ఉత్సాహం, సంగీతం, నృత్యం, స్నేహంతో నిండిపోయింది. ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనల నుంచి సరదాగా సాగిన ఆటల వరకు, ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఆకర్షణీయమైన ర్యాంప్ వాక్ లో పాల్గొన్నవారు విశ్వాసం, సమతుల్యత, శైలిని ప్రదర్శించి, ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. శాస్త్రీయ, సినీ నృత్యాలు కేరింతలతో మార్మోగాయి. చిన్న స్కిట్లు నవ్వులు పూయించాయి. వాద్యపరికరాలు హోరెత్తించాయి. మొత్తంగా ఆయా విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న సామర్థ్యం, నైపుణ్యాలను వెలికితీశాయి. మిస్టర్ అండ్ మిసెస్ ఫ్రెషర్ కిరీట ధారణతో ఈ కార్యక్రమం ముగిసింది. వీరిని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్యం-క్యాంపస్ లైఫ్ విభాగం డైరెక్టర్ అంబికా ఫిలిప్ సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొత్తగా చేరేవారు తమను తాము వ్యక్తీకరించుకోవడానికి, గీతం కమ్యూనిటీలో సభ్యులు కావడం అంటే, ఇంట్లో ఉన్నట్టుగా భావించేలా ఒక శక్తివంతమైన వేదికను సృష్టించడంలో విద్యార్థి నిర్వాహకులు చేసిన కృషిని ప్రశంసించారు. కొత్త విద్యార్థులు తమ విద్యా ప్రయాణానికి నిజంగా చిరస్మరణీయమైన ప్రారంభాన్ని ఇచ్చినందుకు వారి సీనియర్లకు కృతజ్ఞతలు తెలపడంతో, ఈ రెండు రోజుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా ముగిశాయి.



## డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా" డిఆర్ఎస్ ఎంయూఎన్ 2025" వేడుకలు

### కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 22( వాయిస్ టుడే): గుండ్ల పోచంపల్లి మైసమ్మ గూడ లో గల డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన "డిఆర్ఎస్ ఎంయూఎన్ 2025" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ఇలాంటి ఈవెంట్ లను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సామాజిక స్పృహ, క్లిష్టతరమైన సమస్యల పరిష్కారం, నాయకత్వ లక్షణాలు వంటి వాటిని పెంపొందించుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఏకె.అగర్వాల్, గర్వ్ అగర్వాల్, ప్రిన్సిపల్ వేణు గోపాల్, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం లో రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి ఉప్పల్ లో వరంగల్ జాతీయ రహదారిపై సాగుతున్న పనులు గురించి చర్చించడం జరిగింది. ఏకకాలంలో ఎలివేటెడ్ కారిడార్, రహదారి పనులు ప్రారంభమయ్యాయి. కారిడార్, రహదారి విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే కారిడార్, రహదారి పనులను చేపట్టాలని మొదట పనులు మొదలు పెట్టాలని జీహెచ్ఎంసీ చేయగా తాజాగా జిహెచ్ఎంసి కాకుండా ఆర్ అండ్ బీ శాఖల అధికారులకు ఆదేశించడంతో పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఉప్పల్-నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులను చేపట్టి ఏడేళ్లు దాటినా సగం కూడా పనులు కాలేదని,మరోవైపు కింద రహదారి ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి అధ్వానంగా మారిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రెండు రకాల పనులను సమన్వయంతో సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆర్ అండ్ బీ ఆదేశించడంతో పనులు చకచక సాగుతున్నాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సెక్రటేరియట్ ముట్టడిలో పాల్గొని అరెస్ట్ అయిన జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్



నాచారం ఆగస్టు 22(వాయిస్ టుడే):తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల (సేవ్ హైదరాబాద్) గ్రేటర్ హైదరాబాద్ లో కరెంట్ షాక్ తో ఈ మధ్యనే చాలా మంది ప్రాణాలు కోల్పోవడం వీధి దీపాల సమస్య మరియు రోడ్లు, విద్యుత్ స్తంభాలు తీగల ద్వారా ప్రమాదకరమైన పరిస్థితి,డ్రైనేజీ వ్యవస్థ,మంచినీటి సమస్య ఇతర ప్రభుత్వ అశ్రద్ధకు నిరసనగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామ్చందర్ రావు పిలుపుమేరకు సెక్రటేరియట్ ముట్టడిలో పాల్గొని అరెస్ట్ అయిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, వారితో పాల్గొన్నవారు జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి, సీనియర్ నాయకులు రాజిరెడ్డి, గంధ మల్ల గోపి, క్రాంతి కుమార్ మంజుల వాణి పాల్గొన్నారు.



## మెగా హెల్త్ క్యాంప్ ముఖ్య అతిథులుగా రావాలని కొలన్ హన్మంత్ రెడ్డికి ఆహ్వానం

కుత్బుల్లాపూర్ ఆగస్టు 22(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్లో, రాబోయే ఆదివారం 24-08-2025న యశోద హాస్పిటల్ మరియు ఫర్ ద పీపుల్స్ సొసైటీ సహకారంతో,సేవ్ ఫార్మసీ సర్జికల్స్ ఆధ్వర్యంలో నిర్వహించబడనున్న మెగా హెల్త్ క్యాంప్ సందర్భంగా, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి మర్యాదపూర్వకంగా కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం హన్మంతన్న ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని జరిగే ఈ మానవతావాద కార్యక్రమంలో తానే తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫర్ ద పీపుల్స్ సొసైటీ అధ్యక్షుడు క్రాంతి రణదేవ్, సురేందర్, శివ, క్రాంతి, అనిల్, రమేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 27 నుండి శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవాలయం వినాయక చవితి బ్రహ్మోత్సవాలు

### బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పటాన్చెరు : వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని ఈనెల 27వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరవ తేదీ వరకు రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవాలయంలో వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పటాన్చెరులోని ఎమ్మెల్యే నివాసంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వంటశాల తో పాటు రాజగోపురం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా 27వ తేదీ రోజు మహాగణపతికి ప్రత్యేక పూజలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై.. సెప్టెంబర్ ఆరవ తేదీన జాతర, లడ్డు వేలం పాట, రథోత్సవంతో ముగుస్తాయని తెలిపారు. భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న, అర్చకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



## బహదురుపల్లి కాలని వాసులు కొలన్ హన్మంత్ రెడ్డి కలిసి కాలని సమస్యలన పరిష్కరించాలని కోరారు

కుత్బుల్లాపూర్ ఆగస్టు 22(వాయిస్ టుడే): దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి 13వ వార్డు స్మశాన వాటిక మరియు వినాయక నగర్ కాలనీలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక కాలనీ వాసులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మరియు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితంగా అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు ఎండి సలీమ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగభూషణం, గణేష్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.





## శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి వార్షికోత్సవం సందర్భంగా కోలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

కుత్బుల్లాపూర్ ఆగస్టు22 (వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం - 129వ డివిజన్, TSIIC కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయంలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవ వేడుకల్లో, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి "అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాక్షించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు సురేష్ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, హరి కృష్ణ రెడ్డి, కాలనీ అధ్యక్షులు నేతి రాజ్, శ్రీనివాస్ రెడ్డి, మేఘన రెడ్డి, సత్తి రెడ్డి, ఆకుల శ్రీధర్, సంపంగి వెంకటేష్, సురేందర్ రెడ్డి, యాదమ్మ, అన్నపూర్ణ, రమ్య, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## కూన శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక ఆహ్వానాన్ని అందజేసిన శ్రీ నల్లగుట్ట లక్ష్మినరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్ ఆగస్టు22(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీ శ్రీ నల్లగుట్ట లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం గేట్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కెకెయం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక ఆహ్వానాన్ని అందజేశారు. అనంతరం కూన శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానన్ని స్పందించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనా రెడ్డి, ఇంద్రసేన గుప్తా, నర్సింహ రెడ్డి, శ్రీరాములు, యాదగిరి పాటు తదితరులు పాల్గోన్నారు.



## సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కోఆర్డినేటర్గా సయ్యద్ అబ్బాస్

జూబ్లీహిల్స్.. 22 ఆగస్ట్( వాయివే టుడే) : డివిజన్ చెందిన సయ్యద్ అబ్బాస్ ను సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కోఆర్డినేటర్గా నియమిక పత్రం అందించారు.. డాక్టర్ ఉదిత్రాజ్ గారికి ధన్యవాదాలు. అఖిల భారత కెకెసి కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ నవాబ్ ఇబ్రహీం గారు అఖిల భారత కెకెసి కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు. శ్రీ కౌశల్ సమీర్ రాష్ట్ర అధ్యక్షుడు కెకెసి కాంగ్రెస్. నన్ను కెకెసి కాంగ్రెస్ కు సికింద్రాబాద్ పార్లమెంట్ కౌన్సిటియుయెన్సీ కోఆర్డినేటర్ గా నియమించి సయ్యద్ అబ్బాస్ ను లేఖ ఇచ్చారు.



## బందోబస్తు, భద్రత కోణంలో నగర పోలీసు విభాగానికి అత్యంత కీలకం గణేష్ ఉత్సవాలు

హైద్రాబాద్ 22 ఆగస్ట్ (వాయిస్ టుడే): మధుర నగర్ పోలీస్ స్టేషన్ లో కమిషనర్ ఆఫ్ పోలీస్ సి.వి ఆనంద్ ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ బందోబస్తు, భద్రత కోణంలో నగర పోలీసు విభాగానికి అత్యంత కీలకమైన గణేష్ ఉత్సవాలు సమీపిస్తుండటంతో ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ఏమరుపాటుకు తావు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై పోలీసుల దృష్టి పెట్టారు. మధుర నగర్ పోలీస్ స్టేషన్. 27 ఆగస్ట్ వినాయక విగ్రహ ప్రతిష్ట నిమర్జనలు 6 సెప్టెంబర్ రోజున పండుగను చాలా ఘనంగా జరుపుకోవాలని కోరారు.. మిలాద్ ఉన్ నబి..పండుగ కూడా అందరు కలిసిమెలిసి పండుగ జరుపుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో తేజు కుమారి.. %ూముఎవ% కమిటీ %షవర్% జోన్.. ప్రెసిడెంట్.. శ్రీ కృష్ణ శర్మ %ఖశ్రీశ్రీ% జోన్ సెక్రెటరీ.. పీస్ కమిటీ సభ్యులు.. స్థానిక ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 23 ఆగస్టు 2025



## రుద్రారం అంబేద్కర్ కాలనీలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరు:పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని అంబేద్కర్ కాలనీలో పోచమ్మ తల్లి బోనాల జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బోనాల కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు ఉత్సాహంగా నిర్వహించిన ఈ పండుగలో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమం గద్ద మీది శ్రీను, కుమార్ మరియు వారి కుటుంబ సభ్యుల మరియు కాలనీ పెద్దల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాజా మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి,సత్తిరెడ్డి, లక్ష్మారెడ్డి,సందీప్ గౌడ్,శంకర్ పాల్గొన్నారు. శ్రీ బోనాల పండుగ ఉత్సవాలకు ముఖ్య అతిథులు మాట్లాడుతూ, అమ్మవారి దయవల్ల గ్రామం సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి పండుగలు ప్రతి ఏటా ఘనంగా జరుపుకోవడం గ్రామ ఐక్యతకు ప్రతీక అని వారు కొనియాడారు. నిర్వాహకులు కుమార్ మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో ఈ సంవత్సరం బోనాల పండుగను దిగ్విజయంగా నిర్వహించామని తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు,పండుగ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సాంప్రదాయ దుస్తుల్లో డప్పు వాయిద్యాల మధ్య మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకురావడం ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పండుగ వాతావరణం అంబేద్కర్ కాలనీలో ఆధ్యాత్మిక శోభను నింపింది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు కాలనీవాసులు పాల్గొన్నారు.



## రుద్రారం లోని శ్రీ గణేష్ సిద్ధి గణపతి దేవస్థాన బ్రహ్మోత్సవాల పోస్టర్ కరపత్రం ఆవిష్కరించిన కాట శ్రీనివాస్ గౌడ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలోని శ్రీ గణేష్ దేవస్థానంలో 27-08-2025 నుండి 06-09-2025 వరకు జరగబోయే వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు అర్చకులు పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ని మహోత్సవానికి ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం కాట శ్రీనివాస్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులుతో కలిసి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో జరగబోయే శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి బ్రహ్మోత్సవాలు గ్రామ ప్రజలపై శ్రేయస్సు, సుభిక్షం శ్రీ గణపతి ఆశీర్వాదం ప్రజలపై ఉండాలని అన్నారు.



## కిర్బి పరిశ్రమలో సిఐటియు కార్మిక కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా కోశాధికారి రాజయ్య, జనరల్ సెక్రటరీ వివిఎస్ రాజు

### సిఐటియు జెండా కార్మికులకు అండ...

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పఠాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న కిర్బీ పరిశ్రమలో సిఐటియు యూనియన్ నాలుగోసారి ఘనవిజయం సాధించిన సందర్భంగా సిఐటియు యూనియన్ అధ్యక్షుడు చుక్క రాములు పిలుపు మేరకు కిర్బీ పరిశ్రమలో సిఐటియు యూనియన్ కార్యాలయంను జిల్లా కోశాధికారి రాజయ్య మరియు జనరల్ సెక్రెటరీ విఎస్ రాజు లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్మికులకు అండగ సిఐటియు జెండా ఉంటుందని కిర్బీ పరిశ్రమలు పనిచేసే ప్రతి కార్మికునికి ఏ కష్టం వచ్చినా ముందు ఉండేది ఎర్రజెండా అని మరి ఒకసారి గుర్తు చేశారు,, కార్మికుల సమస్యలపై నిరంతర పోరాడుతున్న సంఘం సిఐటియు , కార్మికుల సమస్యలన్నీ సిఐటియు ద్వారానే పరిష్కారం అవుతాయని అనేక వేతన ఒప్పందాలు కొత్త, కొత్త సౌకర్యాలు సిఐటియు సాధిస్తుందని సిఐటియు వలనే కార్మికుల న్యాయం జరుగుతుందని, ఎల్లవేళలా నాయకత్వం అందుబాటులో ఉంటుందని పోరాడే జెండానే కార్మికులు ఆదరించారు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం కార్మికులకు న్యాయం జరిగే విధంగా పని చేసి చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ వి.ఎస్ రాజు, నాయకులు తలారి శ్రీనివాసు, లఖాన్, లక్ష్మను, రాములు, బిలాల్ , శంకరు, మహేశ్వర్ రెడ్డి, ప్రభు, సుధాకర్, శ్యాంసుందర్, విట్టల్, మల్లేష్, రాజేష్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



# నేటి యువతకు మార్గదర్శకులుగా సమాజంలో నేత్రదానం రక్తదానం చేయడమే ఆయన లక్ష్యం

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కూకట్‌పల్లి, ఆగష్టు 22(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీలో పద్మ విభూషణ్ కేంద్ర మాజీ మంత్రి మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా కెపిహెచ్బి డివిజన్ రమ్య గ్రౌండ్ లోని ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హాజరయ్యి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టాన్ని నమ్ముకుని సంకల్పమే ఆయుధంగా లక్ష్యాన్ని చేరుకోవడం చిరంజీవిని చూసే నేర్చుకోవాలని ఆయన సినిమాల ద్వారా వినోదాన్ని, విజ్ఞానాన్ని పంచడమే కాకుండా సమాజానికి తన వంతుగా నేత్రదానం, రక్తదానం వంటి చారిటబుల్ ట్రస్ట్ లు ఏర్పాటు చేసి ఎంతోమందిని ఆదుకుని నేటి యువతకు మార్గదర్శకులుగా చిరంజీవి నిలిచారని కొనియాడారు... ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి, శ్యామల రాజు ,పాతూరి గోపి ,రాజేష్ రాయ్, భగవాన్,వలవల నాయుడు,మహిళా నాయకులు భవాని, చిరంజీవి గారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎండిఆర్ యువసేన చైర్మన్ మాదిరి పృథ్వీరాజ్ కార్యాలయానికి విచ్చేసిన శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు పట్టణం, ఎండిఆర్ యువసేన చైర్మన్ మాదిరి పృథ్వీరాజ్ ని కలవడానికి కార్యాలయానికి విచ్చేసిన శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖమణి అవధూత గిరి మహారాజ్ అనంతరం వారు స్వాగతం పలుకుతూ శాలువాలతో సన్మానం చేసి పాదాలకు నమస్కరించి గురుభక్తిని చాటుకున్నారు, అనంతరం వారు మాట్లాడుతూ శ్రావణ మాస శని అమావాస్య సందర్భంగా 2025 ఆగస్టు 23వ తేదీ శనివారం ఉదయం 5:00 గంటల నుండి శ్రీ దత్తగిరి మహరాజ్ ఆశ్రమంలో శ్రీ జ్యేష్టాదేవి సహిత శనైశ్చరుల తైలాభిషేకం మరియు యజ్ఞ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడె ఈ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను మాకు అందించారు, రేపు జరిగే శని అమావాస్య మహోత్సవం విజయవంతంగా జరగాలని ఆకాంక్షిస్తూ, భక్తులందరూ తప్పక ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని శ్రీ శనైశ్చరులు, జ్యేష్టాదేవి దివ్య కృపాకటాక్షాలు పొందాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారికి శని దోషాలు ఏమన్నాఉంటే తొందరగా తొలగి వ్యాపార సంస్థలు చెందాలని, ఆరోగ్యంగ అష్టైశ్వర్యాలు కలిగి వారి కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని హృదయపూర్వకంగా భగవంతున్ని కలగాలని అన్నారు. మాతృశ్రీ అనసూయ మాత దివ్య ఆశీస్సులతో, శ్రీశ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహరాజ్ సన్నిధిలో, శ్రీశ్రీ 1008 మహామండలేశ్వర్ మహంత్ డా. సిద్దేశ్వరానందగిరి మహరాజ్ ఆధ్వర్యంలో ఈ మహోత్సవం శోభాయమానంగా నిర్వహించడం జరుగుతుంది అని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ సింగ్, ఎండిఆర్ యువసేన సభ్యులు మధు, ప్రణీత్ చారి, చిన్న సాయి,వినయ్, ప్రవీణ్, చోటు, జాన్, ప్రణయ్ షషన్, రాము, తదితరులు పాల్గొన్నారు.



## శ్రావణమాసం వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్

రామచంద్రపురం : శ్రవణ మాసం శ్రవణ శుక్రవారం పురస్కరించుకుని రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ కాశిరెడ్డి పల్లి లో ఉన్న విద్యా భారతి పాఠశాలలో స్కూల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన శ్రీ వరలక్ష్మి వ్రత%శీ% కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ .

## కూకట్ పల్లి సర్వే నెం.1007 భూములు కొనవద్దు

### - ప్రజలకు హక్కుదారుడు హబీబ్ మమ్మద్ విజ్ఞప్తి



బషీర్ బాగ్ : ఆగస్టు 22 ( వాయిస్ టుడే ): కూకట్ పల్లి సర్వే నెంబర్ 1007 భూ లావాదేవీలపై అప్రమత్తంగా ఉండాలని జిపిఏ హక్కుదారుడు హబీబ్ మమ్మద్ ప్రజలను కోరారు. బషీర్ బాగ్ దేశోద్ధారక భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో న్యాయవాదులు బహుద్దీన్ సయ్యద్, నాజర్ అలీ ఖాన్, అసద్ జుబేరి, సుప్రీంకోర్టు అడ్వకేట్ సయ్యద్ హుస్సేన్, రజ్వి, సయ్యద్ రషీద్‌తో కలిసి ఆయన మాట్లాడారు. సర్వే నెం.1007లో ఉన్న 300 ఎకరాల భూమిలో 117 ఎకరాల సంబంధించిన భూమిపై సుప్రీం కోర్టు స్టే విధించిందని తెలిపారు. ఈ వివాదం కోర్టులో ఉన్నప్పటికీ కొంతమంది ఫేక్ డాక్యుమెంట్ లు సృష్టించి అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. అటువంటి వారి బారిన పడకుండా నష్టపోవద్దని క్రయవిక్రయదారులకు విజ్ఞప్తి చేశారు. ఈ భూమి మొత్తం 1500 ఎకరాల భూమిలో 1100 ఎకరాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని తెలిపారు. మిగిలిన భూమి ప్రైమ్ ప్రాపర్టీ క్లెయిమ్ చేస్తుందన్నారు. జ్యోతి ప్రకాష్ నాయుడు, పిల్లి బాలయ్యలు తప్పుడు పత్రాలతో క్లెయిమ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. మిగిలిన 117 ఎకరాల భూమికి జిపిఏ దారుడైన హబీబ్ మొహమ్మద్, జ్యోతి ప్రకాష్ నాయుడు, పిల్లి బాలయ్య వాది ప్రతివాదుల మధ్య సుప్రీంకోర్టు స్టే ఇచ్చిందన్నారు. పిల్లి బాలయ్య, ఫిజాలా హుస్సేన్ నుండి కొనుగోలు చేసిన ఒప్పందం నిరాధారమైందని, రికార్డుల ద్వారా తేల్చడం జరిగిందన్నారు. ఆస్తి కోసం ఇరువు వర్గాలు ప్రతికూల హక్కులు క్లైమ్ చేసుకుంటుండడంతో సుప్రీం కోర్టు స్టే విధించిందన్నారు. భూమి హక్కుదారులను కోర్టు నిర్ధారణ చేసి తీర్పు వెల్లడించేంతవరకు క్రయవిక్రయాలు జరగకుండా ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు. అసలైన హక్కుదారులమైన తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.



## బంగారు మైసమ్మ ఆలయంలో బి.అశోక్ ఆధ్వర్యంలో అన్నదాన మహాదానం

హైదరాబాద్, ఆగష్టు22 (వాయిస్ టుడే): నగరంలోని గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని హనుమాన్ టెక్డి, బంగారు మైసమ్మ ఆలయంలో ఆలయ నాయకులు బి.అశోక్ ఆధ్వర్యంలో అన్నదానం సేవా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గ ఇంచార్జి ఆర్.వి మహేందర్ కుమార్ పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా గొప్ప స్ఫూర్తిని మరియు విలువను జోడించారు. ఈ మహత్తర కార్యక్రమంను విజయవంతం చేయడానికి సహకరించిన ఆలయ కమిటీ కి, భక్తులకు మరియు మద్దతుదారులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కంకయ్య,వేణు, టిల్లు,శంకర్ పాల్గొన్నారు.

## 'మూన్' సెషన్‌లు విద్యార్థుల నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి

### కుతుబుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్

హైదరాబాద్, ఆగస్టు 22: మోడల్ యునైటెడ్ నేషన్స్ (మూన్) సెషన్‌లు విద్యార్థుల విమర్శనాత్మక ఆలోచన మరియు నాయకత్వం వంటి కీలక నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని కుతుబుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్ పేర్కొన్నారు. మూన్ సెషన్‌లు ఐక్యరాజ్యసమితిని అనుకరించే విద్యా సమావేశాలలో ప్రతియొక్క విద్యార్థి పాల్గొని తమ ప్రతిభ కనబరచాలని కోరారు. హైదరాబాద్, గుండ్ల పోచంపల్లి డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ లో శుక్రవారం డిఆర్ఎస్ 2025 మూన్ సెషన్‌లను స్కూల్ డైరెక్టర్లు డాక్టర్ అంజనీ కుమార్ అగర్వాల్, గర్వ్ అగర్వాల్, ప్రిన్సిపాల్, ఐ. వేణుగోపాల్ లతోకలసి కె.పి. వివేకానంద గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మూన్ సెషన్‌లు విద్యార్థులకు భవిష్యత్తు లో ప్రపంచ దేశాలను పరిశోధించడానికి, ప్రపంచ సమస్యలను చర్చించడానికి మరియు అంతర్జాతీయ సమస్యలకు పరిష్కారాలను చర్చించడానికి వీలు కల్పిస్తాయన్నారు. విద్యార్థులు ప్రజా ప్రసంగం, పరిశోధన, రచన మరియు దౌత్యంతో కూడిన నిర్మాణాత్మక ఎజెండాను అనుసరించాలని అన్నారు. మూడు రోజుల మూన్ సెషన్‌లలో ప్రెస్ కార్ప్స్, ఇండియన్ ప్రీమియర్ లీగ్, ఎఫ్ఐఏ, యు.ఎన్.హెచ్.ఆర్.సి, డిఐఎస్ఈసి, యుఎన్ఈపి, డబ్ల్యూఈఎఫ్, ఏ.ఐ.పి.పి.ఎం, నిరంతర సంక్షోభ కమిటీ లతోపాటు ప్రత్యేకంగా నేతాజీ ఫైల్స్ సెషన్‌లను నిర్వహించడం అభినందనీయమన్నారు.



## మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర జనసేన నాయకులు

కూకట్ పల్లిబీ ఆగష్టు 22(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డు కాలనీలో జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీసు నందు డాక్టర్ పద్మభూషణ్, పద్మ విభవిషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలను టీటీడీ బోర్డు మెంబర్ బి .మహేందర్ రెడ్డి, తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాదారం రాజలింగం, వీర మహిళా అధ్యక్షురాలు కావ్య మండపాక, ప్రచార కమిటీ కార్యదర్శి సాగర్ ( ఆర్కే నాయుడు) సమక్షంలో కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు నియోజకవర్గ నాయకులు యెడమ రాజేష్ , దామోదర్ రెడ్డి , సంపత్ నాయక్,సురేష్ రెడ్డి, నందగిరి సతీష్, రామలింగం, శిరీష, నిహారిక,నిఖిత తదితరులు పాల్గొని చిరంజీవి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# రేషన్ డీలర్లకు వెంటనే 5000 కనీస గౌరవ వేతనం చెల్లించాలి

## రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం....

సికింద్రాబాద్, ఆగస్టు 22 (వాయిస్ టుడే ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీ ప్రకారం రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం 5000 ల రూపాయల తో పాటు కమిషన్ పెంపును వెంటనే ప్రకటించాలని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద శాంతియుత ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు, జనరల్ సెక్రెటరీ రెడ్డిమల్ల హనుమాన్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్ రెడ్డి, ధరావత్ మోహన్ నాయక్ లు ముఖ్యులుగా హాజరై మాట్లాడారు. రేషన్ డీలర్లు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ కుటుంబాలను పోషించుకో లేని స్థితిలో ఉన్నారన్నారు. ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీ ప్రకారం గౌరవ వేతనం, కమిషన్ రూపాయలు 300కు పెంచి అందించాలన్నారు. ఏప్రిల్ నెల నుండి ఆగస్టు వరకు చెల్లించవలసిన ఐదు నెలల బియ్యం పంపిణీ కమిషన్ డబ్బులు చెల్లించలేదని కమిషన్ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. కమిషన్ డబ్బులను ఏ నెలలో ఆ నెలకు చెల్లించాలని కోరారు. రేషన్ షాపులను మినీ సూపర్ మార్కెట్ లు గా గుర్తించి మరిన్ని నిత్యావసర సరుకుల ను



పేద ప్రజల కు అందుబాటులో తేవాలన్నారు. దుమ్ము దూలితో తరచూ అనారోగ్యం పాలవుతున్న రేషన్ డీలర్ల కుటుంబాలకు హెల్త్ కార్డులు జారీ చేయాలనీ కోరారు. రేషన్ డీలర్లు చనిపోతే కుటుంబానికి దాహన సంస్కారాలకు 30000 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. బియ్యం దిగుమతి చార్జీలను ప్రభుత్వమే భరించాలన్నారు. గత పది సంవత్సరాలుగా పేరుకుపోయిన పాత బకాయిలను వెంటనే చెల్లించాలని, గోదాము నుండి రేషన్ దుకాణాలకు బియ్యం చేర్చేసరికి తరుగు వచ్చి డీలర్లు నష్టపోతున్నందున తరుగుదల కింద రెండు శాతం బియ్యం కోటాను అదనంగా అందించాలన్నారు. రేషన్ దుకాణాల అద్దెను ప్రభుత్వమే భరించాలని, రేషన్ భవన నిర్మాణానికి హైదరాబాద్లో 1000 చదరపు గజాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. రేషన్ డీలర్లలో ఉన్నత విద్యావంతులైన వారికి శాఖ పరమైన పదోన్నతులు కల్పించి వారి సేవలను వినియోగించు కోవాలన్నారు. రేషన్ డీలర్లకు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ లను కల్పించాలన్నారు. పోర్టబిలిటీ సిస్టం వచ్చినందున రేషన్ కార్డులో బై ఫర్ కేషన్ విధానాన్ని నిలుపుదల చేసి కొత్త షాపుల ఏర్పాటు లను రద్దు చేయాలన్నారు. అత్యవసరమైతే గ్రామీణ ప్రాంతాల్లో 800 వందల కార్డులు పట్టణ ప్రాంతాల్లో 1200 కార్డులకు పైబడి ఉన్న రేషన్ షాపులు మాత్రమే బైఫర్కేషన్ చేయాలన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు, ప్రభుత్వం వెంటనే స్పందించి రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి రేషన్ డీలర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## డీజేలకు అనుమతి లేదు.. సమస్యలు సృష్టించవద్దు.

### డిసిపి రాహుల్ హెగ్డే,

హైదరాబాద్, ఆగస్టు 22 (వాయిస్ టుడే ప్రతినిధి): ధ్వని కాలుష్య ప్రమాదాలు, వినికిడి సమస్యలు, గుండె సమస్యలు వంటి ఆరోగ్య సమస్యల కారణంగా గణేష్ నిమజ్జనానికి డిజె కు అనుమతి లేదనీ, సమస్యను సృష్టించవద్దని ప్రజలకు డిసిపి రాహుల్ హెగ్డే సూచించారు. శు క్రవారం కారా?నాలోని నార్త్ జోన్ ట్రాఫిక్ ఎసిపి కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథి డిసిపి రాహుల్ హెగ్డే, అదనపు డిసిపి వేణు గోపాల్, ఎసిపి శంకర్ రాజు, తిరుమలగిరి సిఐ మధు బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిపి రాహుల్ హెగ్డే మాట్లాడుతూ.. గణేష్ పండుగ సురక్షితమైన విగ్రహాల తరలింపు కోసం జిహెచ్ఎంసి, కాంటోన్మెంట్ తో సమన్వయం చేసుకోవడం, సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేయాలని అభ్యర్థించారు. హైదరాబాద్ ట్రాఫిక్ ఉల్లంఘనలపై 18 ఏళ్లలోపు డ్రైవింగ్ పై తీవ్రమైన చర్యలు చేపడతామన్నారు. పిల్లలను డ్రైవ్ చేయమని ప్రోత్సహించే తల్లిదండ్రులు అభియోగాలు ఎదుర్కొంటారనీ, వాహన రిజిస్ట్రేషన్ సస్పెండ్ చేయబడుతుందన్నారు. జంక్షన్లలో రాంగ్ సైడ్ డ్రైవింగ్, తాగి డ్రైవింగ్ చేయడం వల్ల రెండవసారి నేరం చేసిన వారు జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందాని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు రోడ్డుపై సమస్యలను ఎదుర్కోకుండా ఉండటానికి, సురక్షితమైన డ్రైవింగ్ కోసం ప్రత్యేక బృందాలు యంత్రాలతో నీటి ఎద్దడిని తొలగిస్తాయన్నారు. నార్త్ జోన్ ఏసిపి కార్యాలయం ప్రజల అవగాహన కోసం కమిషనర్ ఆఫ్ పోలీస్ అనుమతితో కొత్త అవెంజర్ బైక్‌ను ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో నాలుగు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల సిఐలు ఎస్సైలు ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## విద్యార్థులు ఎల్లప్పుడూ ట్రాఫిక్ నియమాలను పాటించాలి

### బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్


### రోడ్డు భద్రతపై తార్నాక రైల్వే డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన

సికింద్రాబాద్, ఆగస్టు 22 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థులు ఎల్లప్పుడూ ట్రాఫిక్ నియమాలను పాటించాలనీ, రోడ్లు దాటేప్పుడు జీబ్రా క్రాసింగ్ లేదా ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను ఉపయోగించాలని బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం తార్నాక లోని రైల్వే డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, నివారణ అనే అంశంపై బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, విద్యార్థులు రోడ్డు దాటేప్పుడు ఎల్లప్పుడూ తల్లిదండ్రులు లేదా ఇతర పెద్దల సహాయం తీసుకోవాలనీ సూచించారు. నడవడానికి ఎల్లప్పుడూ ఫుట్‌పాత్‌ను ఉపయోగించాలని, ఫుట్‌పాత్‌పై నడుస్తున్నప్పుడు వ్యతిరేక దిశలో నడవాలన్నారు. తద్వారా వచ్చే వాహనాల దృశ్యమానత గమనించ వచ్చన్నారు. సురక్షితంగా ఉంటుందనీ తెలిపారు. పిల్లలు మీ తల్లిదండ్రులకు మరియు ఇతర పెద్దలకు ఎల్లప్పుడూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని చెప్పాలన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ తల్లిదండ్రులను, పెద్దలను గౌరవిస్తూ క్రమశిక్షణతో ఉండాలనీ, బస్సు, ఆటో, కారు ఎక్కేటప్పుడు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలనీ, బాగా చదువుకుని తల్లిదండ్రులను గర్వపడేలా నడుచుకోవాలనీ సూచించారు. యువత నిర్లక్ష్యమైన డ్రైవింగ్ తో ప్రాణాలు పోగొట్టు కుంటున్నారని, రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో ఓయూ సబ్ ఇన్స్పెక్టర్ శరత్ చెంద్ర, ప్రిన్సిపాల్ డా.సుషల్ తుకరం అంబేద్కర్, టీచర్స్ జంశీత్ చౌదరి, పాఠశాల విద్యార్థులు, బేగంపేట టిటిఐ సిబ్బంది సాయి, కృష్ణ పాల్గొన్నారు.

## తుకారం గేట్ పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశం




సికింద్రాబాద్, ఆగస్టు 22 (వాయిస్ టుడే ప్రతినిధి): రాబోయే గణేష్ ఉత్సవాలకు సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనల గూర్చి శుక్రవారం తుకారం గేట్ పోలీస్ స్టేషన్ లో గోపాలపురం ఏసిపి ఆధ్వర్యంలో ప్లీజ్ కమిటీ సమావేశం నిర్వహించారు. గణేష్ ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయకుని నవరాత్రులు, శోభయాత్ర ఉత్సవాలు జరుపుకోవాలని ఎసిపి సూచించారు. ఈ సమావేశంలో గోపాలపురం డివిజన్ లోని గోపాలపురం పోలీస్ స్టేషన్, మారేడుపల్లి పోలీస్ స్టేషన్, తుకారం గేట్ పోలీస్ స్టేషన్ చెందిన పీస్ కమిటీ మెంబర్స్, తుకారం గేట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ, మారేడుపల్లి ఎస్ హెచ్ ఓ, గోపాలపురం ఎస్ హెచ్ ఓ, అదనపు ఇన్స్పెక్టర్లు, ఎస్సై లు, పోలీస్ స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.



## సంతోషిమాతా ఆలయంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పూజలు

సికింద్రాబాద్, ఆగస్టు 22 (వాయిస్ టుడే ప్రతినిధి): శ్రావణమాసం ఎంతో పవిత్రమాసం అని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం రాంగోపాల్ పేట డివిజన్ జీరా లోని శ్రీ సంతోషి మాతా దేవాలయాన్ని దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మాసంలో అమ్మవార్లకు మహిళలు ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహిస్తారని చెప్పారు. శ్రావణమాసం లో చివరి శుక్రవారం ను పురస్కరించుకుని అమ్మవారిని దర్శించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు ప్రేమ్ కుమార్, కె.కిషోర్, లక్ష్మీపతి, అరుణ్ గౌడ్, కుమార్ యాదవ్, జనార్దన్, రాజు పాల్గొన్నారు.

## హైదరాబాద్ మహానగరంలో రోడ్ల సొగసు చూడతరమా!?

### భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు

### బీజేవైఎం జిల్లా కార్యదర్శి క్రాంతికుమార్

కూకట్‌పల్లి, ఆగస్టు 22(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ రాజధానిగా నగరంలో ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా గుంతలు పడ్డ రహదారులపై వాహనదారులు రాకపోకలు సాగించలేక అనేక అవస్థలు పడుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్ల దుస్థితిని పట్టించుకోం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. నగర్ రోడ్లపై ప్రయాణం చేయాలంటే సర్కస్ స్వీట్లు చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో నూతన రోడ్ల నిర్మాణం చేపట్టాలని, ఈ క్రమంలో సెక్రటేరియట్ చలో సెక్రటేరియట్ ముట్టడికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ఇచ్చిన పిలుపు మేరకు సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర బిజెపి ఓబీసీ నాయకులు చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, బిజెపి కూకట్పల్లి డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు,సీనియర్ నాయకులు కట్ట శంకర్ రెడ్డి, ఫణీంద్ర శర్మ, మంజునాథ్ లను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.





## గుంతల మయంగా రహదారులు... నగరంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వైఫల్యానికి నిదర్శనం

### కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్

కూకట్‌పల్లి, గష్టు 22(వాయిస్ టుడే) హైదరాబాద్ మహానగరంలోని మూడు కమిషనర్లో రోడ్లు గుంతల మయం అయ్యాయి, విద్యుత్ తీగలు ప్రజల ప్రాణాలకు పాశాలుగా మారాయి, విద్యుత్ దీపాలు లేక హైదరాబాద్ అంధకారంగా మారింది. పొల్యూషన్ వాటర్ కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. నగర పరిపాలన అస్తవ్యస్తంగా మారింది.ఇది కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన వైఫల్యానికి నిదర్శనం. ప్రజలను మభ్యపెట్టి ఉచిత హామీలతో గెలిచిన కాంగ్రెస్, ఇప్పటి వరకూ హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది. ఈ పరిస్థితులను నిరసిస్తూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య పాలనను ఖండిస్తూ, రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు సెక్రటేరియట్ ముట్టడిలో మూసాపేట్ బీజేపీ కార్పొరేటర్ మహేందర్ కొడిచెర్ల పాల్గొన్నారు. జీహెచ్ఎంసీ, హైడ్రా, విద్యుత్ శాఖ, వాటర్ వర్క్స్ శాఖల్లో సమన్వయ లోపం, నిధుల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ముఖ్యమంత్రి మొద్దు నిద్రలో ఉన్నారని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మహేందర్ కొడిచెర్ల ను మరియు మూసాపేట్ బీజేపీ శ్రేణులను పోలీసులు అరెస్టు చేశారు.



## ఘనంగా పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు

**రాజేశ్వరి ఫౌండేషన్ అనాథ వృద్ధాశ్రమంలో ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు సిహెచ్ వి రామారావు ఆధ్వర్యంలో భోజనం,పండ్లు,స్వీట్స్ పంపిణీ.**

**వృద్ధులకు అందజేసిన కూకట్‌పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, జాయింట్ సెక్రటరీ నాగుల అంజిబాబు.**

కూకట్‌పల్లి, ఆగస్టు 22(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ పరిధిలోని రాజేశ్వరి ఫౌండేషన్ అనాథ వృద్ధాశ్రమంలో పద్మ భూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలు ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు సిహెచ్ వి రామారావు ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు.అనంతరం వృద్ధులకు అన్న సమారాధన భోజన కార్యక్రమం,పండ్లు,స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యాకయ్య మాట్లాడుతూ సినిమా, సమాజం, ప్రజా జీవన రంగాలలో విశిష్టమైన సేవలు గర్వకారణమే కాకుండా స్ఫూర్తిదాయకంగా నిలిచాయని అన్నారు. ఆయన తెలుగు సినిమాకు చేసిన సేవలు, అందించిన వినోదం ఎప్పటికీ మరిచిపోలేనిదని కొనియాడారు.అలాగే రాజకీయ రంగం నుంచి పలువురు నేతలు కూడా చిరంజీవి సేవాభావం, ప్రజల పట్ల ఆయన చూపిన మమకారం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.చిరంజీవి ఆయురారోగ్యాలతో భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటూ హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు,మురళి తదితరులు పాల్గొన్నారు.




## పార్లమెంట్‌లో రిజర్వేషన్లపై మాట్లాడని అధికార ప్రతిపక్షాలు.... బీసీలకు నిరాశ

### జాజుల శ్రీనివాస్ గౌడ్

సికింద్రాబాద్, ఆగస్టు 22 (వాయిస్ టుడే ప్రతినిధి): పార్లమెంటులో బీసీ రిజర్వేషన్లపై అధికార ప్రతిపక్షాలు నోరు మెదపక పోవడం దురదృష్టకరమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం అధ్యక్షతన 42% బీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతుపై సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడారు. బీసీల పట్ల బాధ్యతతో స్పందించాల్సిన ఎన్డీఏ కూటమి స్పందించకుండా బీసీలకు తీవ్ర నిరాశ, నిస్పృహలకు గురిచేశారని తమ ఆవేదన వెలుబుచ్చారు. నెలరోజుల పాటు కొనసాగిన పార్లమెంట్ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై పార్లమెంటులో కనీసం చర్చ జరగకపోవడం అత్యంత బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిన తర్వాత కూడా పార్లమెంట్లో చర్చించకపోవడం బీసీల పట్ల చిత్తశుద్ధి లేదనే స్పష్టత కనబడుతుందన్నారు. అనుకున్నంత స్థాయిలో ఇండియా, ఎన్డీఏ కూటములు రిజర్వేషన్లపై మాట్లాడలేదని ఈ కూటముల ను బండ కేసి కొట్టి బీసీ రిజర్వేషన్లు సాధించుకునే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ దళిత సంఘాల రాష్ట్ర అధ్యక్షులు బత్తుల చంద్రం మాట్లాడుతూ 42% బీసీల రిజర్వేషన్ల సాధనకు దళిత సంఘాల ఐకాస రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతుగా ఉంటుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళిత బహుజను లదే జనాభా ఎక్కువ అని అందరూ ఏకతాటిపైకి వచ్చి రిజర్వేషన్ల కోసం బలంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నవీన్ గౌడ్, భాస్కర్ చారి, వనం రమేష్, సునీల్, తుమ్మ శ్రీనివాస్, యాదగిరి, మేడిపల్లి జనార్ధన్, జైపాల్, భీమ్ రావు, నర్సింగరావు పాల్గొన్నారు.



## బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఫిలిం ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మెగాస్టార్ చిరంజీవి.. ఎంతోమందికి ఆదర్శం

**– భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఫిలిం ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి స్వయంకృషితో ఎంతోమందికి బ్యాక్ బోన్ గా నిలిచిన మానవతావాది మెగాస్టార్ చిరంజీవని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ అన్నారు. ప్రముఖ సినీ హీరో, పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు యాదాద్రి – భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాలలో బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి అభిమానులకు పంచి ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్స్,పాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చిరంజీవి కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న భువనగిరి ఖిల్లా అభివృద్ధికి సహకరించడంతోనే నేడు భువనగిరి ఖీలా అభివృద్ధికి అడుగులు పడుతున్నాయని అన్నారు. ఇలా మానవ సేవ మాధవ సేవని శాంతిదూత మదర్ తెరిసా ను నమ్మిన మెగాస్టార్ చిరంజీవి బ్లడ్, ఐ బ్యాంక్‌ను స్థాపించి ఎంతో మందికి రక్తదానం, నేత్రదానం చేస్తున్నారన్నారు. సేవా కార్యక్రమాలకు మారుపేరుగా మెగాస్టార్ చిరంజీవి నిలిచారని ఆయన కొనియాడారు. భవిష్యత్తులో చిరంజీవి మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు గ్యాస్ చిన్న, సోమ రవీందర్ రెడ్డి, యనగండ్ల సుధాకర్, కర్తల జగన్, పి ఎస్ శ్రీనివాస్, బర్రె సురేష్, నిషాంగి కళ్యాణ్ చక్రవర్తి, దర్గాయి దేవేందర్, కొండమడుగు రాము,బోల్లేపల్లి రాము తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## భువనగిరి ఖిలా రోప్ వే పనులు ప్రారంభమైన సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలాభిషేకం

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో భువనగిరి ఖిలా రోప్ వే పనులు ప్రారంభమైన సందర్భంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధి లో భాగంగా యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ రైలు, బీబీనగర్ ఎయిమ్స్ అలాగే భాగ్యనగర్ కు చెరువులో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న భువనగిరి ఖిల్లా అభివృద్ధి లో భాగంగా కేంద్రం స్వదేశీ సందర్శన్ లో భాగంగా ఖిల్లా కు రోప్ వే ఏర్పాటుకు 53 కోట్ల రూపాయలు కలెక్టర్ గారికి రిలీజ్ చేయడం జరిగిందని అలాగే ఇంకా నాలుగు రెట్లు ఖర్చయినా కూడా కేంద్ర ప్రభుత్వమే అభివృద్ధికి పంపిణీ చేస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లాను ముందు వరుసలో ఉంచిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి కి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా పాల్గొన్నవారు జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, చందుపట్ల వెంకటేశ్వరరావు, సుర్వి శ్రీనివాస్ గౌడ్,జిల్లా కార్యదర్శి మేడి కోటేష్,ఆకుతోట రామకృష్ణ,మంగు నరసింహారావు, చిరిక సురేష్ రెడ్డి, జనగాం నరసింహచారి, బండారు లోకేష్, పట్టణ ప్రధాన కార్యదర్షి రాళ్లబండి కృష్ణచారి, యాట వెంకట్, కొల్లోజు సతీష్,కొలిచిలిమ మల్లికార్జున్,తిరుమలేష్, కానుకుంట్ల రమేష్,తాడూరి బాల శంకర్,నాగరాజు,వాస నర్సింగ్, అజయ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ శాఖ - పొలం బాట

ముదిగొండ మండలం ఆగస్ట్ 22 వాయిస్ టుడే : మధిర నియోజకవర్గం లోని ముదిగొండ మండల పరిధిలోని కట్టకూరు గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో "విద్యుత్ శాఖ– పొలం బాట "కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు కెపాసిటర్స్ ఉపయోగాల గురించి మరియు రైతులు విద్యుత్ మోటర్లు/ ట్రాన్స్ఫార్మర్స్ దగ్గర తీసుకోవాల్సిన భద్రత చర్యచర్యల గురించి వారికి వివరించడం జరిగింది. అదేవిధంగా రైతు సోదరులు తమ యొక్క ట్రాన్స్ఫార్మర్ దగ్గర ఫీజులు వేయటం గాని లైన్స్ దగ్గర రిపేర్ చేయడం అనేది సొంతంగా చేయవద్దని డిపార్ట్మెంట్కు సంబందించిన అధికారులకు సమాచారం అందించి రిపేర్ చేయించుకోవాలని కోరడం జరిగింది. అదేవిధంగా రానున్న వినాయక చవితి వేడుకలను జరుపుకునే వినాయక మండపాల దగ్గర నాణ్యమైన వైర్లు/పరికరాలను వాడుకొని విద్యుత్ భద్రతా సూత్రాలను పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని మండల విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాస్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి పెద్దపీట వేసిందని సద్వినియోగం చేసుకోవాలి

**- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి పెద్దపీట వేసిందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. శుక్రవారం రోజు బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ లో మధ్యాహ్నం భోజన నాణ్యత పరిశీలించారు, మెనూ ప్రకారం ఈరోజు వండిన ఆహారాన్ని పరిశీలించి విద్యార్థులకి వడ్డించారు.రోజు మీకు అందించే ఆహారం లో ఎలా ఉందని రుచికరంగా ఉంటుందా లేదా అని విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు.స్కూల్ లో విద్యార్థులు సంఖ్య ఎంత ఉందని, ఎంత మంది టీచర్స్ ఉన్నారని, అందరూ వస్తున్నారా అని ఆరా తీశారు. ఇంత మంది టీచర్స్ ఉన్న స్కూల్ లో విద్యార్థుల సంఖ్య తక్కువ గా ఉందని విద్యార్థుల సంఖ్య బాగా పెరిగేలాచూడాలన్నారు.గ్రామస్థులతో మీటింగ్ పెట్టి తల్లిదండ్రులు వాళ్ళ పిల్లలని ప్రభుత్వ బడి లో చేర్పించేలా వాళ్ళకి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియం ఉందని, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులుఉన్నారని, అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని, మంచి ఆహారం పెడుతున్నాం అని గ్రామాలలో తెలియపరచాలన్నారు.

గత సంవత్సరం లో 10 వ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాం అని అన్నారు. స్కూల్ లో అవినాష్ అనే విద్యార్థి తో కలెక్టర్ మాట్లాడారు, విద్యార్థి ని 12 వ గుణింతం తప్పు లేకుండా చెప్పడంతో కలెక్టర్ విద్యార్థిని అభినందించారు.అనంతరం కొండమడుగు గ్రామంలో పల్లె దవాఖాన ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.

ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు ఎందుకు ఆసుపత్రికి వచ్చారని, ఆసుపత్రి సిబ్బంది ఎలా చూసారని, ఏమైనా ఇబ్బంది కలిగించారా ఆసుపత్రి సిబ్బందిని అని వచ్చిన పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఆసుపత్రి లోఎంత మంది సిబ్బంది విధులకు హాజరయ్యారని అని రిజిస్టర్ పరిశీలించారు. ఆసుపత్రి పరిధిలో గత నెలలో జరిగిన ఎన్ని డెలివరీ లు జరిగాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ఎన్ని నార్మల్ డెలివరీ లు జరిగాయో, ప్రైవేట్ లో ఎన్ని జరిగాయని అని తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ఇటీవల డెలివరీ అయినా మహేశ్వరి అనే బాలింత తో మాట్లాడారు పుట్టిన పాపా , మీ ఆరోగ్యం ఎలా ఉంది అడిగారు.ప్రభుత్వ ఆసుపత్రి లో డాక్టర్ లు ఎలా చూసార ని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని , ఎవరు కూడా ప్రైవేట్ ఆసుపత్రి లకు వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోవద్దు అని అన్నారు.ఆసుపత్రి లో ఓవర్ హెడ్ ట్యాంక్ కి మిషన్ భగీరథ నీటీ సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## విద్యా ప్రమాణాలు బాగుండాలి

**విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**వంగపహాడ్ లోని జడ్పీ హైస్కూల్, అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే విద్యా ప్రమాణాలు బాగుండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. హసన్ పర్తి మండలం వంగపహాడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పలు తరగతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏడు, పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి గదిలో సాంఘిక శాస్త్రంలోని జాతీయోద్యమ పాఠ్యాంశాన్ని ఉపాధ్యాయుడు బోధిస్తుండగా పాఠ్యాంశంలో ఉన్నట్లుగా దేశ పటాన్ని చూపిస్తూ ఆనాటి ప్రాంతాలను విద్యార్థులు గుర్తించాలని కలెక్టర్ సూచించగా విద్యార్థులు గుర్తించారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఉపాధ్యాయులు నిర్వహించిన ప్రారంభ పరీక్ష, దానికి సంబంధించిన జవాబు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఏడో తరగతి విద్యార్థులతో ఆ ప్రశ్న పత్రంలోని ప్రశ్నలకు విద్యార్థులను కలెక్టర్ జవాబులు అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఉపాధ్యాయులు మెరుగుపరచాలని సూచించారు. త్వరలో పాఠశాలను మళ్లీ సందర్శిస్తానని.. ఆ రోజు నాటికి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా ప్రమాణాలతో పాఠ్యాంశాల బోధన సాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలోనే ఉన్న అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారుల సంఖ్య, అక్కడ అందుతున్న సౌకర్యాలను గురించి ఆరా తీశారు. గ్రామానికి చెందిన విద్యార్థులు బయటకు వెళ్లి చదువుకోవడానికి గల కారణాలను ఆరా తీసి నివేదికను సమర్పించాలని ఎంఈఓ శ్రీనివాస్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంఈఓ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు కృషి చేయాలి



తొర్రూరు, ఆగస్ట్ 22 వాయిస్ టుడే: సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు వైద్య, ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలని మాల మహానాడు యువజన విభాగం జిల్లా నాయకులు రాకేష్ యనమల, గిరిజన నాయకులు భూక్యా అరుణ్ లు కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్వో భూక్యా రవి రాథోడ్ ను నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

వర్షాకాలంలో గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మందులు అందించాలని వైద్యాధికారిని కోరారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....వర్షాకాలంలో ఏ ఏ జాగ్రత్తలు పాటించాలో గ్రామీణులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, దానికి ఆరోగ్య సిబ్బంది చొరవ చూపాలన్నారు. దోమ కాటు వల్ల డెంగ్యూ, విష జ్వరాలు వస్తున్నాయని, వాటిని అరికట్టేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది చేపట్టే క్యాంపులకు యువజన విభాగాల నుండి సహకారం అందిస్తామని తెలిపారు. ఆరోగ్యహితమైన గ్రామాలను ఏర్పాటు చేసేందుకు అందరి సహకారం అవసరమని కోరారు.

# ప్రజల మధ్య విద్వేషాలు రేపుతున్న బిజెపి

**బిజెపి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**బిజెపి పాలనలో క్రిస్టియన్, ముస్లింల పైన దాడులు**

**ఓట్ల దొంగతనంతో కుట్రలు చేస్తున్న బిజెపి**

**భవిష్యత్తు తరాలను కాపాడుకోవాలంటే ఐకమత్యంగా ఉండాలి**

**కాజీపేట దర్గా ఉత్సవాల్లో వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య వ్యాఖ్యలు**




ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: కొంతమంది తమ రాజకీయ స్వార్థం కోసం ప్రజల మధ్య విద్వేషాలు రేపే ప్రయత్నం చేస్తున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. కాజీపేటలో నిర్వహించిన సయ్యద్ షా అఫ్జల్ బియబాని దర్గా 174వ సందల్, ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్యేలతో కలిసి ఎంపీ డాక్టర్ కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ ఎవరి మత గ్రంథంలోనూ ఇతరులను ద్వేషించాలి, హాని చేయాలని ఎక్కడా చెప్పలేదని ఎంపీ పేర్కొన్నారు. మన పక్కన ఉన్న వారి చిరునవ్వుకు మనమే కారణం కావాలని పిలుపునిచ్చారు. బిజెపి చాప కింద నీరులా మతోన్మాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనాలు పొందే ప్రయత్నం చేస్తోందని కావ్య విమర్శించారు. ఇతర రాష్ట్రాల్లో క్రిస్టియన్ల పైన, ముస్లింల పైన దాడులు జరుగుతున్నాయని గుర్తుచేశారు. మరోవైపు ఓట్ల దొంగతనంతో కూడా బీజేపీ కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. మన భవిష్యత్తు తరాలను కాపాడుకోవాలంటే సమాజం మొత్తం ఐకమత్యంగా ముందుకు సాగాలని ఎంపీ కావ్య పిలుపునిచ్చారు.

కాజీపేట దర్గా చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పవిత్ర స్థలం అని అన్నారు. ప్రతి సంవత్సరం ఇక్కడ జరిగే సందల్, ఉర్సు ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీక అని తెలిపారు. ముస్లింలతో పాటు అన్ని మతాల ప్రజలు ఇక్కడకు చేరుకొని భక్తిశ్రద్ధలతో పాల్గొనడం ఒక విశిష్టమైన సంప్రదాయం అన్నారు. మన సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత కొనసాగుతూ అందరికీ అభివృద్ధి, సంతోషం చేకూరాలని అఫ్జల్ బియబాని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య దర్గా వద్ద చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉత్సవాల విజయవతం నిర్వహణ కోసం కృషి చేసిన నిర్వాహకులను ఈ సందర్భంగా ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మత పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద విధానాలను వ్యతిరేకించాలి

## రాజకీయ శిక్షణ తరగతుల్లో రాష్ట్ర నాయకులు సోమయ్య




తొర్రూరు, ఆగస్టు 22 వాయిస్ టుడే : దేశంలో బిజెపి పార్టీ అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను తిప్పి కొట్టేందుకు గ్రామ శాఖల స్థాయిలో నుండి పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పి.సోమయ్య అన్నారు. తొర్రూరు మండల కేంద్రంలో తిరుమల ఫంక్షన్ హాల్ లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న సిపిఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించి ఆయన మాట్లాడారు. కేంద్రం లో బిజెపి పార్టీ అడిందే ఆట,పాడిందే అన్న చందంగా తయారైందని మండిపడ్డారు. స్వతంత్రంగా పని చేసే ఎన్నికల సంఘాన్ని చేతిలోకి తీసుకోని బిహార్ లో సామూహికంగా ఓట్ల తొలగింపు చేపట్టి రాజ్యానికి విరుద్ధంగా వ్యవహరించి ప్రజాస్వామ్యాన్ని అపహాసం చేసిందని వారు పేర్కొన్నారు. బిజెపి మెజారిటీ మతాన్ని రెచ్చగొట్టి ఆయా ఓట్లను ఐక్యం చేసి ఎన్నికల్లో లబ్ధి పొందుతుందన్నారు. ప్రజాస్వామాన్యాన్ని అణచి వేస్తుందని, అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తుందన్నారు. మైనార్టీలు, దళితులు, గిరిజనులు, మహిళలపై దాడులకు పాల్పడుతూ సామాజిక న్యాయాన్ని దెబ్బతీస్తుందన్నారు.అనంతరం గునిగంటి రాజన్న ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన శిక్షణ తరగతులలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో గట్టెక్కడానికి అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను అమలు చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని దుయ్యబట్టారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను గ్రామ స్థాయిల లోకి తీసుకువెళ్ళి ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. క్లాసులు ప్రారంభ సూచికగా పార్టీ జెండాను సీనియర్ నాయకులు జన్నపురెడ్డి సోమిరెడ్డి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటి సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి యం.డి.యాకూబ్, గునిగంటి మోహన్, సీతారాం, హరి,మండల నాయకులు యం.సాంబయ్య, జె.శ్రీనివాస్, దొనక దర్గయ్య, సాయి మల్లు, జితేందర్ రెడ్డి, డి.యాకయ్య, బొల్లం మమతా, కె.యాకయ్య, కొత్త వెంకటరెడ్డి, ఉమ్మగాని యాకయ్య, దొమ్మటి సోమయ్య, తిమ్మిడి రవి, యనమాల క్రాంతి కుమార్, బోర స్వామి, వెంకటేశ్వర్లు, ఉమ్మగాని యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా షోయబుల్లాఖాన్ వర్ధంతి వేడుకలు



కరీంనగర్,ఆగస్టు 22(వాయిస్ టుడే): బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,జర్నలిస్ట్ షోయబుల్లా ఖాన్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ ముందుగా షోయబుల్లాఖాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షోయబుల్లాఖాన్ భాగ్య ప్రపంచానికి అంతగా తెలియని త్యాగధనుడని, ఆయన చరిత్రను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. షోయబుల్లా ఖాన్ ఒక తెలుగు పాత్రికేయుడని,తెలంగాణ విమోచన ఉద్యమంలో నిజాం పాలన,రజాకర్ల దురాగతాలను ఎదిరిస్తూ వార్తలు సంపాదకీయాలు రాసి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన అక్షర యోధుడని కొనియాడారు.ఆనాటి నిజాం ప్రభుత్వం ఆయన రచనలను నిషేధించినప్పటికీ,ఆయన మానవతా వాదిగా నిజాం నిరంకుశత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల హక్కుల కోసం పోరాటం చేశారన్నారు. ముఖ్యంగా ఆయన రచనలను ఆయుధాలుగా మార్చుకొని ప్రభుత్వ దురాగతలను ఎండగట్టారని, హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి జరిగిన ఉద్యమంలో షోయబుల్లాఖాన్ కీలక పాత్ర పోషించారని తెలిపారు. షోయబుల్లా ఖాన్ తెలంగాణ చరిత్రపుటల్లో ఒక మహోన్నత వ్యక్తిగా నిలిచిపోయారని,ఆయన ప్రజల మేలు కోసం చేసిన ఉద్యమాలు,కృషి త్యాగాలు మర్చిపోలేనివన్నారు. షోయబుల్లాఖాన్ మత దురాహంకారానికి వ్యతిరేకి అని తెలిపారు.అందుకే ఆయన ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తెలిపారు. షోయబుల్లా ఖాన్ స్ఫూర్తి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందు కొనసాగాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సమీపరవేజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్, సమీయుల్లా అహ్మద్, షహజాద్, సాబీర్,ఫసి,ఫయాజ్ చిస్తి,ఆఫ్నాన్, సైద్,ఫహాద్ పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాం

### చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 22 : కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు శుక్రవారం బోయినపల్లి మండల కేంద్రంలో పనుల జాతరలో భాగంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బోయినపల్లి మోడల్ స్కూల్ వెళ్లేందుకు 25లక్షల రూపాయలతో ఏర్పాటుచేసిన సిసి రోడ్డు ను శంకుస్థాపన చేసే ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. అనంతరం బోయినపల్లి గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ లను శాలువాలతో సత్కరించారు. అనంతరం స్తంభం పల్లీ గ్రామంలో 12 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించబోయే అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేసి భూమి పూజ చేశారు అలాగే మల్టీపర్పస్ వర్కర్లను సన్మానించారు ఆయన వెంట మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, డిఆర్డిఓ శేషాద్రి,ఎంపీడీవో జయశీల, ఇన్చార్జి తహసిల్దార్ భూపేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిరెడ్డి మహేశ్వర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమణారెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్ట పల్లి సుధాకర్ ,సింగిల్ బిండ చైర్మన్లు జోగినపల్లి వెంకటరమణరావు, వేసి రెడ్డి దుర్గారెడ్డి, మాజీ ఎంపిటిసి అక్కనపల్లి ఉపేందర్ తదితరులు ఉన్నారు.





# మతసామరస్యానికి ప్రతీక అఫ్జల్ బియబాని దర్గా

**వివిధ మతాల పీఠాధిపతుల ఉపన్యాసం**

**ఐక్యతకు చిహ్నంగా నిలిచిన అఫ్జల్ బియబాని దర్గా ఉత్సవాలు**

**పేదవాడికి సాయం చేయడంలోనే నిజమైన భగవంతుడు ఉన్నాడు**

**ఉత్సవాలకు హాజరై ప్రార్థనలు చేసిన ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు**

కాజీపేట, వాయిస్ టుడే: మతసామరస్యానికి ప్రతీక గా కాజీపేట హాజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాభాని ఉర్సు దర్గా ఉత్సవాలు నిలిచాయి కాజీపేట బియాభాని దర్గా ఉత్సవాలు రెండవ రోజు అట్టహాసంగా జరిగాయి ఈ ఉత్సవాలకు దేశ నలుమూలల నుండి వివిధ మతాల పీఠాధిపతులు హాజరయ్యారు ఈ సందర్భంగా పీఠాధిపతులు మాట్లాడుతూ హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాభాని దర్గా కుల, మతాల సామరస్యానికి ప్రతీక అని ఉపన్యాసించారు. హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని ఉర్సు దర్గా ఉత్సవాలు ఐక్యతకు చిహ్నంగా నిలిచాయని వారు అన్నారు. కులం ఏదైనా మతం ఏదైనా భగవంతుడు ఒక్కడే అని వారు పేర్కొన్నారు పేదవాడికి సాయం చేయడంలో నిజమైన భగవంతుడు ఉన్నాడని హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా పీఠాధిపతి ఖుస్రూ పాషా తెలిపారు.

**హాజరైన ఎమ్మెల్యేలు, ఎంపీ, జిల్లా ఉన్నతాధికారులు..**

హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని ఉర్సు దర్గా ఉత్సవాలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి కలెక్టర్ స్నేహ శబరిష్ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి కాజీపేట తహసిల్దార్ బాబు సింగ్ తదితరులు హాజరై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అఫ్జల్ బీహార్ దర్గా కులమతాలకు అతీతం అని ఐక్యతకు చిహ్నమని తెలిపారు దర్గా ఉత్సవాలకు వస్తున్న భక్తులు భక్తిశ్రద్ధలతో తమ మొక్కలను సమర్పించి భగవంతుని ఆశీర్వాదాలు పొంది తిరిగి గృహాలకు క్షేమంగా వెళ్లాలని వారు కోరారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ప్రజా సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఆ భగవంతుడిని ప్రార్థించినట్టు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మతాలకు చెందిన పీఠాధిపతులు, మతపెద్దలు, బిషప్ లు, పాస్టర్లు పాల్గొన్నారు.



## ముదిగొండలో ఉపాధి హామీ పనుల జాతర

ముదిగొండ మండలం ఆగస్ట్ 22 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనుల జాతర లో భాగంగా ముదిగొండ లో పశువుల షెడ్డు ప్రారంభించి చెక్కు అందజేశారు అనంతరం న్యూ లక్ష్మీపురం లో నర్సరీలో పని చేసే గ్రామ పంచాయితీ వర్కర్ రవీందర్, వనసేవ వెంకన్న ను సన్మానించి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు ప్రభుత్వం పని కల్పిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రటరీలు దేగల సురేష్,రామకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉసికల రమేష్, మహ్మద్ అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ ఆదాయం పెంపుకు కృషి చేయాలి

### కరీంనగర్ ఈడి సాల్మన్ రాజు

తొర్రూరు, ఆగస్ట్ 22 వాయిస్ టుడే : ఆర్టీసీ సంస్థ ఆదాయం పెంపుకు సిబ్బంది కృషి చేయాలని ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడి సాల్మన్ రాజ్ తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ డిపోను కరీంనగర్ జోన్ ఈడీ సందర్శించారు. ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలు, కొత్త రూట్ లకు బస్సుల ఏర్పాటు, వస్తున్న ఆదాయంపై ఈ డీ తొర్రూరు డి ఎం పద్మావతి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన గేట్ సమావేశంలో వీడి మాట్లాడుతూ.. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడంలో డ్రైవర్ల పాత్ర కీలకమని తెలిపారు. రవాణా వ్యవస్థలో అతిపెద్ద సంస్థ అయిన ఆర్టీసీ నిత్యం వేలాదిమంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చుతుందని తెలిపారు. డ్రైవర్ గా విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వ్యసనాల జోలికి వెళ్ళవద్దని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలన్నారు. ఆర్టీసీ ఆదాయం పెంపుకు సిబ్బంది కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలోనే ఉత్తమ రీజియన్ గా వరంగల్ ను నిలిపేందుకు సిబ్బంది తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఐ రజిత, ఎంఎఫ్ విజయ్ కుమార్, సూపరిటెండెంట్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు, ఆగస్ట్ 22 వాయిస్ టుడే : అంగన్వాడి కేంద్రాలను గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఏసిడిపిఓ విజయలక్ష్మి కోరారు. మండలంలోని అమ్మాపురం అంగన్వాడి సెంటర్ లో సామాజిక వేడుకలో భాగంగా శుక్రవారం చిన్నారులకు అక్షరభ్యాస కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం పంపిణీ చేసే సరుకులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బిడ్డ పుట్టగానే మురుపాలు పట్టించాలని,ఆరు నెలలు తల్లిపాలు సజీవ పౌష్టిక ఆహారంగా పరిగణించబడతాయని అన్నారు. గర్భిణీలు, బాలింతలు ఆకుకూర పాలు గుడ్లు మాంసం ఎక్కువ తీసుకోవాలని దీనివల్ల తల్లి శిశువు ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. అంగన్వాడి సెంటర్ లలో ప్రభుత్వం పంపిణీ చేసే పౌష్టికాహారాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎస్.కె గౌసియా, అంగన్వాడి టీచర్లు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

జమ్మికుంట ఆగస్టు 22 (వాయిస్ టుడే): రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల,బిజిగిరి షరీఫ్ గ్రామాల పరిధిలోని పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్. తనుగుల పాక్స్ చైర్మెన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు,బిజిగిరి షరీఫ్ గ్రామ తాజా,మాజీ సర్పంచ్ కటంగురి యుగంధర్ రెడ్డి లు పార్టీలో చేరారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన 18 నెలల్లో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదవాడికి వెన్నెముకలాగా మారిందని,ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సొసైటీలకు రెండు సార్లు కొనసాగింపు ఇచ్చినందుకు ప్రభుత్వానికి,హుజూరాబాద్ ఇంచార్జి గా ఉన్న ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రణవ్ తోనే సాధ్యమని ఆ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## మనమంతా హిందువులం మనమంతా సోదరులం

### విజయవంతంగా కొనసాగిన ఎస్సీ కులాల, సంచార తెగల ఆత్మీయ సమ్మేళనం.

కరీంనగర్,ఆగస్టు 22(వాయిస్ టుడే): సామాజిక సమరసత వేదిక,జాతీయ ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవనంలో ఎస్సీ కులాల,సంచార తెగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది.మనమంతా హిందువులం మనమంతా సోదరులం అనే నినాదంతో ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక అఖిలభారత సమరసత కన్వీనర్ శ్యాం ప్రసాద్ సామాజిక సమసరసత వేదిక అఖిలభారత కళా ప్రముఖ అప్పాల ప్రసాద్ లు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఎస్సి లోని 59 కులాల వాళ్ళు ఏదో ఒక సందర్భంలో కలుస్తూ ఉండటం వల్ల,సమరసతా భావం వెల్లి విరుస్తుందన్నారు.ఎస్ సి లు,ఇతర కులాల వారి మధ్య అంతరాలుతొలగిపోవాలని ఆశించినట్లుగానే,ఎస్ సి కులాల మధ్య అసమానతలు తొలగించేందుకు కృషి చేయాలన్నారు. కులం పేరుతో పరిహాసాలు ఆడొద్దని,ఎక్కువ తక్కువ భేదాలు చూపొద్దని,ఇంట్లో కుటుంబ సభ్యులకు కూడా ఉపయోగించే పదాల విషయంలో జాగ్రత్తలు చెప్పాలని,కష్ట సుఖాల్లో భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్భంగా బెడ,బుడగ జంగం,మాల,జంగం,మోచి,వాల్మీకీ, మాదిగ,మాల,గోసంగి,నేతకాని,మిథుల అయ్యవార్లు,చిందు,పెద్దమ్మల వాళ్ళు,మాష్టిమొదలైన కుల పెద్దలకు సన్మానం చేశారు.ఈ ప్రోగ్రాంలో సమరసతా వేదిక రాష్ట్ర కార్యదర్శి పి రామారావు,ఎస్ సి రిజర్వేషన్ పరిరక్షణ సమితి అధ్యక్షులు దావు సంతోష్,జిల్లా అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి,ఎస్ సి పరిరక్షణ సమితి కార్యదర్శి కల్లెపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.



## మండల స్థాయి క్రీడ పోటీలు ప్రారంభం

### క్రీడలను ప్రారంభించిన ఎంపీడీవో జయశీల

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 22: బోయినపల్లి మండల స్థాయిలో ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో బీమా జయశీల పాల్గొన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ విలాసాగర్ లో ఇట్టి వేదికను ఏర్పాటు చేయడం అభినందించే తగ్గ విషయమని అన్నారు.విద్యార్థిని విద్యార్థులు పోటీ ఇవ్వడం క్రీడలలో గొప్పతనం. గెలుపు ఓటములు సహజం క్రీడల పట్ల విద్యార్థులకు ఆసక్తి ఉంటది. క్రీడతో పాటు విద్యను అభ్యసించా లని విద్యార్థులకు సూచించారు. ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి ఆస్కారం ఉంటుందన్నారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో ఎదగాలని ఆశిస్తున్నాను. గ్రామీణ క్రీడలు ప్రోత్సహించడానికి ఎస్ జి ఎఫ్ ముఖ్య ఉద్దేశం అని రెండు రోజులపాటు జరిగే క్రీడలను మొదటి రోజు బాలికలకు కోకో ,వాలీబాల్ ,అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు క్రీడలతోమానసిక శారీరిక దారుఢ్యం మానసిక ఉల్లాసం తో పాటు మంచి అలవాటు అలవర్చుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవోలతో పాటు ప్రధానోపాధ్యాయులు పలువురు వాలీబాల్ కోకో అథ్లెటిక్స్ క్రీడలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రావణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలుకు చర్యలు తీసుకోండి

### తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రుద్ర సంతోష్ బీసీ సంఘాల జేఏసీ పక్షాన వినతి

కరీంనగర్, ఆగస్టు 22(వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని దీని కొరకు ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని బీసీలకు న్యాయం చేయాలని స్థానిక అతిథి గృహంలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రుద్ర సంతోష్ ను కలిసి విన్నవించారు. బీసీ సంఘాల జేఏసీ నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్,మియాపూర్ రవీంద్ర చారి, మహేష్,రాజు ఆధ్వర్యంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంఘాల జేఏసీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఆధారంగా స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పడం దానికి అనుగుణంగా అసెంబ్లీలో బిల్లు పెట్టడం జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి ఈ బిల్లును పంపిన ఇంతవరకు దీనిపై స్పందన లేదు కాంగ్రెస్ ప్రభుత్వమే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి బీసీ రిజర్వేషన్లను 42 శాతం సాధించాలని బీసీలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రుద్ర సంతోష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో నలభై రెండు శాతం ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.అలాగే ఈనెల 24న 25న రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ మరియు ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజు వారు పాల్గొనే పాదయాత్రలో బీసీలందరూ బీసీ సంఘాలు బీసీ నాయకులు పాల్గొని మద్దతు పలకాలని కోరారు.

# పేదలకు కేటాయించిన నివేశన స్థలంలో మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ ఎత్తివేయాలి

### లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్




జమ్మికుంట ఆగస్టు 22 (వాయిస్ టుడే): అర్హులైన పేదలకు కేటాయించిన నివేశన స్థలాల్లో అక్రమంగా డంపింగ్ యార్డ్ కు కేటాయించడం సిగ్గుచేటని, వెంటనే డంపింగ్ యార్డ్ ని ఎత్తివేసి ఇందిరమ్మ ఇల్లు పూర్తిస్థాయిలో నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున అర్హులైన పేదలతో ఎమ్మార్వో కార్యాలయం వరకు ప్రదర్శన ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డిఓ రమేష్ బాబుకు వినతి పత్రం ఇచ్చారు. ఆర్డీవో మాట్లాడుతూ సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని సర్వేనెంబర్ 275, 77, 78లలో అర్హులైన పేదలను గుర్తించి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 2006 సంవత్సరంలో సుమారు 370 మంది కి నివేశన స్థలాలు కేటాయించారని, ఇందిరమ్మ పథకంలో భాగంగా కొంతమంది స్లాబ్ లెవల్, లెంటల్ లెవెల్, కొన్ని ఇండ్లు నేర్చుకున్నప్పటికీ పూర్తిస్థాయిలో నిర్మించుకున్నప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ కు కేటాయించడం మూలంగా ఇళ్ల మధ్యలో మున్సిపాలిటీ వారు చెత్తాచెదారం వేస్తూ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. దీంతో నివాసయోగ్యంగా లేక కనీస వసతులు లేకపోవడం మూలంగా అక్కడ నివాసం ఉంటున్నఉంటున్నారు పట్టణ కేంద్రంలోని అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్నారు.

లబ్ధిదారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే అక్రమంగా మున్సిపాలిటీ వారు కొన్ని ప్లాట్లను స్వాధీనం చేసుకుని డంపింగ్ యార్డ్ కు వాడుకుంటున్నారని ఇది సరైనది కాదన్నారు. పేదలకు కేటాయించిన నివేశన స్థలాల్లో అక్రమంగా కేటాయించిన డంపింగ్ యార్డ్ తొలగించి, పేదలకు నివాసయోగ్యానికి ఉపయోగపడే విధంగా మౌలిక వసతులైన కరెంటు నీళ్ల సౌకర్యం రోడ్ల సౌకర్యం కల్పించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు బాసిర సంపత్ రావు, దండిగారి సతీష్, కన్నం సదానందం, వడ్లూరి కిషోర్, అర్హులైన పేద లబ్ధిదారులు నాగిశెట్టి వెంకటేశ్వర్లు, గూడెం రాజు, ఎండి ఫయాజుద్దీన్, కనకం సరోజన, మేకల రాజేందర్, దామెర సంతోష్, విజయ, మార్త కృష్ణవేణి, సుమతి, మధునయ్య, సమ్మయ్య, హేమలత, స్వప్న తదితరులు వందమంది పాల్గొన్నారు.




## జనహిత పాదయాత్రను విజయవంతం చేద్దాం

### నగర కాంగ్రెస్ సమాయత్త సమావేశం

### నగరంలోని ప్రతి నాయకుడు,కార్యకర్త పాల్గొనాలి

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.

కరీంనగర్, ఆగస్టు 22(వాయిస్ టుడే): ఈ నెల 24 న చొప్పదండి నియోజకవర్గంలో జరిగే జనహిత పాద యాత్ర మరియు 25 న శ్రమదానం కార్యక్రమాలను విజయవంతం చేయాలని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.ముకరంపుర లోని నగర కాంగ్రెస్ కార్యాలయంలో సమాయత్త సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఉమ్మడి జిల్లా మంత్రులు,శాసన సభ్యులు మరియు ముఖ్యనాయకులు పాల్గొనే ఈ పాదయాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తూ రాబోయే రోజుల్లో చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగుతుందని అన్నారు.ప్రతి ఒక ఉమ్మడి జిల్లాలోని ఒక నియోజక వర్గంలో మొదటి దఫా పాదయాత్ర జరుగుతుందని ఈ పాదయాత్రలో నగరంలోని 66 డివిజన్ల నుండి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ నెల 24 న గంగాధర మండలం ఉప్పరిమల్యాల నుండి ప్రారంభమై కురిక్యాల చౌరస్తా మీదుగా గంగాధర వరకు పాదయాత్ర కొనసాగుతుందని 25 న ప్రభుత్వ పాఠశాలలో శ్రమదానం ఉంటుందని రెండు రోజులు తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని ఇది మంచి అవకాశంగా భావించాలని ప్రతి ఒక్కరూ విధిగా పాల్గొనాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి తాజ్,సీనియర్ నాయకులు సమద్ నవాబ్,చర్ల పద్మ దన్న సింగ్ డివిజన్ల అధ్యక్షులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల ఆధ్వర్యంలో నూతన ప్రెస్ క్లబ్ సభ్యులకు సన్మానం



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 22 : మండల నూతన ప్రెస్ క్లబ్ సభ్యులకు మండల రేషన్ డీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పట్నం ప్రసాద్, కార్యవర్గం నల్లగొండ వేణుగోపాల్, కాసారపు శ్రీధర్ గౌడ్, గజ్జల శ్రీనివాస్, సావన పెల్లి గణేష్, గడ్డం తిరుపతి, కుస రవి, శ్రీనివాస్ లను శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఎర్ర నరసయ్య, ప్రధాన కార్యదర్శి ఉప్పుల రాజు, ఉపాధ్యక్షులు డబ్బు వెంకటరెడ్డి , దికొండ శకుంతల, గడ్డం వెంకటేశ్వర్లు, కొత్తపేట సుభాష్ , పొత్తూరి సురేష్ బాబు పాల్గొన్నరు.

## ముల్కనూర్ ఎస్సై గా నియమితులైన రాజును కలిసిన మండల యూత్ కాంగ్రెస్ నాయకులు

భీమదేవరపల్లి, ఆగస్టు 22, (వాయిస్ టుడే ప్రతినిధి): ముల్కనూర్ నూతన ఎస్సైగా నియమితులైన రాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన భీమదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, ఇట్టి కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల రమేష్, అసెంబ్లీ కార్యదర్శి బొల్లంపల్లి రాజు, యూత్ అసెంబ్లీ కార్యదర్శి వల్లెపు మహేందర్, యూత్ మండల వైస్ ప్రెసిడెంట్ గుడికందుల రాజు, మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బుర్ర ప్రశాంత్, అంబాల రాజ్ కుమార్, చిట్టంపల్లి స్వామి పాల్గొన్నారు



# హుజూరాబాద్‌లో మారుతున్న రాజకీయాలు

### వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ మరియు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ఎస్‌లో భారీ చేరికలు

హుజురాబాద్ ఆగస్టు 22 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం రోజురోజుకు వేడెక్కుతోంది. నిన్న మొన్న బిజెపి నుంచి ఈటెల ముఖ్య అనుచరులు పార్టీని వీడి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఇదిలా ఉండగా ఒక్కరోజు వ్యవధిలోనే అటు కాంగ్రెస్ పార్టీ నుంచి కూడా పలువురు మాజీ సర్పంచులు, కీలక నేతలు బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. హుజురాబాద్లో బిఆర్ఎస్ పార్టీ హవా కొనసాగుతుందా అనే అనుమానాలే వ్యక్తం అవుతాయి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోవడంతో జమ్మికుంట మండలానికి చెందిన పలువురు మాజీ సర్పంచులు, కీలక నేతలు శుక్రవారం రోజు కాంగ్రెస్‌కు రాజీనామా చేసి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. బి ఆర్ ఎస్ పార్టీ లో చేరినవారిలో తనుగులా మాజీ సర్పంచ్ రామస్వామి, శంభునిపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, పాపక్కపల్లి మాజీ సర్పంచ్ మహేందర్ , శాయంపేట మాజీ సర్పంచ్ భద్రయ్య, నాగంపేట మాజీ సర్పంచ్ కృష్ణ రెడ్డి,



రాచపల్లి సదానందం, జైద శ్రీనివాస్ లు ఉన్నారు. హుజురాబాద్ ప్రజానేత, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ కండువాలు కప్పుకున్న నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ హయాంలోని జరిగిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే తిరిగి కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తిస్థాయిలో వ్యతిరేకత వచ్చిందని, పార్టీలో కొనసాగితే తమకు రాజకీయ భవిష్యత్తుతో పాటు కనీస విలువ కూడా ఉండదని గ్రహించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పోరాడే బిఆర్ఎస్ పార్టీలో చేరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కూడా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరేలా అనుక్షణం ప్రభుత్వంతో పోరాడుతున్నారని, ఇకనుంచి మేము కూడా అతని బాటలోనే నడుస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పాలనతో విసిగిపోయారని, ముఖ్యంగా రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కెసిఆర్ పాలనలో తెలంగాణలో రామరాజ్యం నడిచిందని, ఇప్పుడు రాక్షస పాలన నడుస్తుందని అన్నారు. పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో తెలంగాణ సస్యశ్యామలమైందని, దేశంలోనే అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలంతా తిరిగి కెసిఆర్ పాలన కోరుకుంటున్నారని, భవిష్యత్తులో తప్పక కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలంతా బిఆర్ఎస్ పార్టీ వైపే చూస్తున్నారని, ఇకనుంచి రాబోయే అన్ని ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జైయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్లపల్లి రాజేశ్వర్ రావు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధి

**త్వరలో హైస్కూల్‌కు కొత్త భవన నిర్మాణానికి శంకుస్థాపన**

**గెస్ట్ హౌస్ నిర్మాణానికి చర్యలు**

**సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్య**

**ఎమ్మెల్యే చింతగుంట విజయ రమణారావు**



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-22 వాయిస్ టుడే: ప్రణాళిక బద్ధంగా సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ పట్టణంలోని జెడ్పి బాలురు హై స్కూల్ లో ముప్పై రెండు లక్షలతో ఆధునికరించిన గదులను ప్రారంభించారు. అనంతరం మండల ప్రజా పరిషత్ లో ఐదు లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించారు. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి, పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. త్వరలోనే పట్టణంలో సుల్తానాబాద్ ప్రభుత్వ హై స్కూల్ ఒక కోటి యాభై లక్షలతో కొత్త భవనానికి శంకుస్థాపన చేయనున్నట్టు చెప్పారు. ప్రైవేట్ స్కూళ్ల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని చెప్పారు. ఉన్నత విద్యను అభ్యసించిన క్వాలిఫైడ్ టీచర్లతో విద్యాభ్యాసం చేస్తున్నారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే పట్టణంలో పదిహేనుకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి శాంతినగర్ వరకు రోడ్డు విస్తరణ, నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా ఆరవై లక్షల రూపాయలతో ఆర్ అండ్ బి షెటర్స్ కొత్త వాటిని నిర్మిస్తున్నట్లు త్వరలోనే నాలుగు కోట్ల తో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మించనున్నట్లు,పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, నాయకులు వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, డి దామోదర్ రావు, పన్నాల రాములు, ఉస్తేం గణేష్,కుమార్ కిషోర్, పన్నాల రాములు, కందుకూరు ప్రకాష్, ముస్త్యాల రవీందర్, అమిరిశెట్టి రాజలింగం, తొర్రి కొండ ప్రభాకర్ పోచం, కె. ప్రకాష్ రావు,హౌసింగ్ పీడీ రాజేశ్వర్ రావు, ఎంపీడీవో,దివ్య దర్శనం, ఎంఈఓ, రాజయ్య,హెడ్మాస్టర్లు,రత్నాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ జేఈ,సచిన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ రవి కుమార్**

నాగార్జునసాగర్ ఆగస్టు 22 వాయిస్ టుడే ప్రతినిధి: మహాత్మ జ్యోతిబాపూలే గురుకులానికి చెందిన విద్యార్థులు ఈనెల21వ నల్గొండలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొని విజయం సాధించారు. సాధించిన వారిలో నందకిషోర్ ఒక కిలోమీటర్ పరుగు పందెం లో స్వర్ణం సాధించగా, దినేష్ జావాలేన్ త్రో లో స్వర్ణం సాధించగా, గణేష్ లాంగ్ జంప్ అరవింద్ హరి పరుగు పందెంలో రజితం సాధించగా, రవితేజ కాంస్య పథకం సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ మన గురుకులానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అనంతరం విజయం సాధించిన విద్యార్థులను మెడల్స్ తో ఇస్తూ వారిని అభినందించారు. అథ్లెటిక్స్ లో విజయం సాధించిన విద్యార్థులు మహబూబ్ నగర్ జిల్లాలో ఆగస్టు 30,31 వ తేదీన నిర్వహించే రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొన్న ఉన్నారని పిడిలు జ్యోతి, అరుణ తెలిపారు.

## పి ఆర్ టి యు మహాధర్నా విజయవంతం చేయండి

నాగార్జునసాగర్ ఆగస్టు 22 వాయిస్ టుడే ప్రతినిధి: పి ఆర్ టి యు కాంట్రిబ్యూటరీ




పెన్షన్ (CPS) విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పెన్షన్ విగ్రహ దినమైన సెప్టెంబర్ 1 న పి ఆర్ టి యు సంఘ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద మహాధర్న నిర్వహించబోతున్నట్లు పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వి వెంకట్రామ్ నాయక్ కోరారు, శుక్రవారం ధర్నాకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం మెమో నంబర్ 57, 58 ల ప్రకారం 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంఘ ఆధ్వర్యంలో నిర్వహించబోయే ఈ మాహ ధర్నాకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో హైదరాబాదులోని ఇంద్ర పార్క్ వద్ద పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బూరుగు రామ్మూర్తి, షేక్ మెహజాబీ, గులాం అంజాద్, మహమ్మద్ అంజూమ్ అర, కంపెల్లి ధర్మారెడ్డి, పున్న అనిత పాల్గొన్నారు..

## చేపలకు వెళ్లిన వ్యక్తి మృతి

వాయిస్ టుడే/ మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 22: (జడ్చర్ల )నవాబుపేట్ మండలం పరిధిలో కాకర్జాల్ లో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతిచెందిన నవాబుపేట్ ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కాకర్జాల్ గ్రామానికి చెందిన గుర్రంపల్లి చెన్నయ్య(37) గ్రామానికి చెందిన పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఈనెల 21వ,తేదీన చనిపోయినట్లు భార్య స్వప్న శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్




సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-22 వాయిస్ టుడే: బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు పిలుపు మేరకు, బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్ లో బిజెపి ఆధ్వర్యంలో సచివాలయం ముట్టడి కార్యక్రమ%శీ%లో భాగంగా రేషన్ డీలర్ లకు కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన గౌరవ వేతనం, కమిషన్ ను వెంటనే ప్రకటించాలని పంపిణీ చేసిన బియ్యం కమిషన్ ప్రతి నెల చెల్లించాలని డీలర్ల ఆర్థిక ఇబ్బందులను తొలగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన వేతనం నెలకు ఐదు వేల రూపాయలు, కమిషన్ క్వింటాలుకు మూడు వందల రూపాయలు ఇప్పించాలని గత ఐదు నెలలుగా కమిషన్ డబ్బులు చెల్లించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని, ఈ సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు విమర్శించడం జరిగింది. అరెస్ట్ ఐన వారిలో సుల్తానాబాద్ బిజెపి ప్రధాన కార్యదర్శి కందునూరి కుమార్, బీజేవైఎం జిల్లా నాయకులు శేఖర్ మాస్టర్, డీలర్లు మండల అధ్యక్షులు బొంగోని కొమురయ్య, డీలర్ల మండల కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు..

## కొత్తూరి రాజయ్యకు ఫిజియోథెరపీ చేపించిన మడ్డి సాయి కిషోర్



సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఆగస్టు-22 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామంలో మంగళవారం ఆదర్శ హాస్పిటల్ సహకారంతో తెలంగాణ జాగృతి విద్యార్థి సమైక్య పెద్దపెల్లి జిల్లా నాయకులు మడ్డి సాయి కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబ సభ్యుడు కొత్తూరి రాజయ్య కు ఫిజియోథెరపీ చేపిస్తావని హామీ ఇచ్చిన తరుణంలో సుల్తానాబాద్ ఆదిత్య ఫిజియోథెరపీ డాక్టర్ సతీష్ ద్వారా ఫిజియోథెరపీ చేపించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు తెలంగాణ జాగృతి విద్యార్థి నాయకులు మడ్డి సాయి కిషోర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు..



## ప్రజల ఆరోగ్య సేవల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ మిషన్లు అందజేత

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-22వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణంలోని వారాహి రెస్టారెంట్ అధినేత గుజ్జ విజయ్ రావు కుమారుడు గుజ్జ హద్యుత్ రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి పేషంట్ల సౌకర్యార్థం బీపీ మిషన్లు అందజేసి ఉదారత చాటుకున్నారు. అనంతరం స్థానిక మానసిక వికాలంగుల కేంద్రంలో అన్నదానం నిర్వహించారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్న గుజ్జ విజయ్ రావు తన కుమారుడీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ మిషన్లు అందజేయడం పట్ల ఆస్పత్రి సూపరింటుండెంట్ డాక్టర్ రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఒజ్జ సతీష్ యాదవ్, చిట్టవేని సదయ్య, ఆశినేని సంతోష్, కార్తీక్. రౌతు విజయ్, అజయ్, సాయి. శివ, తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎల్ఏ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి దుద్దిళ్ళ

కరీంనగర్,ఆగస్టు 22(వాయిస్ టుడే): మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మరియు సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పరామర్శించారు.



## రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలి ఎరువుల విక్రయ స్టాక్ రిజిస్టర్ నమోదు చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ రూరల్,ఆగస్టు 22(వాయిస్ టుడే): దుర్శేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలోని ఎరువుల విక్రయ కేంద్రాన్ని, గోదామును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు.గోదాములో నిలువలను,విక్రయ కేంద్రం స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.రిజిస్టర్ లో రైతువారీగా అమ్మకాలు నమోదు చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విస్తీర్ణం ఆధారంగా రైతులకు ఎరువులు పంపిణీ చేయాలని, ప్రతి ఏ.ఈ.ఓ తప్పనిసరిగా విక్రయాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు.ప్రైవేటు డీలర్ల దగ్గర ఉన్న ఎరువుల నిల్వలను ఏ.ఈ.ఓలు పరిశీలించి రైతులకు ఇప్పించాలని అన్నారు. అనంతరం సంఘ భవనం ఆవరణలో కలెక్టర్ మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,దుర్శేడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ తోట తిరుపతి,జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,ఏడిఏ రణధీర్, ఏంఏవోలు సత్యం,పైడితల్లి పాల్గొన్నారు.



## మహాశక్తి ఆలయంలో శ్రావణ మాసం చివరి రోజున పూజలు నిర్వహించిన అశేష భక్తజనం

కరీంనగర్,ఆగస్టు 22(వాయిస్ టుడే): శ్రావణ మాస చివరి రోజున కరీంనగర్ పట్టణంలోని మహాశక్తి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం నెలలో విశేష పూజలతో ఆలయం భక్తుల సందడితో భక్తి పారవశ్యంతో పూజలు నిర్వహించారు.



## భుఅక్రమదారులకు వత్తాసు పలుకుతూ భూ తగాదాల్లో ఎస్ఐ జోక్యం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 22: ప్రజలను రక్షించాల్సిన పోలీసులు భూ తగాదాల్లో తలదూర్చి తప్పుడు కేసులు బనాయించి, బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు ఆరోపించారు. ఈ మేరకు బాధితులు విలేకరులతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లికి చెందిన మద్దెల గోవర్ధన్ మాట్లాడుతూ1964లో తమ తాత పేరుతో రిజిస్ట్రేషన్ అయిన భూమిని వారసత్వంగా సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. అయితే కొంత భాగం మాత్రమే అమ్మకం జరిగినా, ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త బినామీల పేర్లతో నకిలీ పత్రాలు సృష్టించి మిగిలిన భూమిని కూడా కొనుగోలు చేసినట్లుగా చూపిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. 2018కు ముందే తాము భూమిని అమ్మినట్లుగా తప్పుడు పత్రాలు తయారు చేసి తమను బెదిరించారని, దీనిపై కోర్టులో కేసు వేయగా ఆ కేసు ఇంకా నడుస్తోందని వివరించారు. ఇదిలా ఉండగానే, ఇటీవల మరోసారి నకిలీ పత్రాలను సృష్టించి కోర్టులను, పోలీసులను తప్పుదారి పట్టించి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకొని, పోలీసుల సహకారంతో తమను భూమిలోనికి రానీయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తమపై దౌర్జన్యాలు చేసి, మరోసారి తప్పుడు కేసులు బనాయించారని, రెవెన్యూ%-%పంచాయతీ అధికారులు కూడా పోలీసులతో కలిసి అన్యాయం చేస్తున్నట్లుగా అనిపిస్తోందని బాధితులు మండిపడ్డారు. మాకు రక్షణ ఇవ్వాల్సిన పోలీసులు మమ్మల్నే కేసుల్లో ఇరుక్కొడుతున్నారు. మేము ఎవరిని ఆశ్రయించాలి? ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు న్యాయం చేయాలి. లేకపోతే మాకు చావే శరణ్యం" అంటూ బాధితులు గోడు వెళ్లబోసుకున్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 23 ఆగస్టు 2025



## నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల కీలక పాత్ర వహిస్తాయి

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 22 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎస్ పోతారం గ్రామంలో ఈరోజు సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఐపిఎస్ గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఇలాంటి ఉపయోగం ఉందో మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు. నేరరహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం ప్రజలకు భద్రత, సెన్సాఫ్ ఆఫ్ సెక్యూరిటీ కలిగించడంలో సీసీ కెమెరాలు చాలా ముఖ్యం నేరాలను నియంత్రించడంలో మరియు నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయి. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వ్యాపారస్తులను వివిధ సంఘాల నాయకులను ప్రజా ప్రతినిధులను అభినందించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు గ్రామస్తులను ప్రోత్సహించిన గ్రామ విపిఓ సంపత్ కానిస్టేబుల్ ను అభినందించి సన్మానించడం జరిగింది.



పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్ .. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన గ్రామ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, మరియు ప్రజా ప్రతినిధులు, వ్యాపారస్తులు తదితరులను అభినందించారు. పోతారం (%ూ% ), గ్రామంలో ఎంట్రీ, ఎగ్జిట్, ముఖ్యమైన చౌరస్తాలలో 10 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేరాలను నియంత్రించడంలో నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల కీలక పాత్ర వహిస్తాయి, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చు, నేరరహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం, ప్రజలకు భద్రత, సెన్సాఫ్ ఆఫ్ సెక్యూరిటీ కలిగించడంలో సీసీ కెమెరాలు చాలా ముఖ్యం, నేరాలను నియంత్రించడంలో మరియు నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తాయి, సీసీ కెమెరాలు 24 గంటల నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. జిల్లాలో నేరాల అదుపు చేయడానికి పోలీసులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు భాగస్వామ్యం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. నేరస్తుడు నేరం చెయ్యలేను అని చెప్పినా సీసీ కెమెరాలు చూపించినచో తను చేసిన నేరాన్ని ఒప్పుకోవడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలు ఉన్న ఇండ్లలో కాలనీలలో గ్రామాలలో నేరస్తులు నేరం చేయడానికి భయపడతారని తెలిపారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ అందుబాటులో ఉన్నందున ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు గ్రామస్తులు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని సూచించారు. సిద్దిపేట జిల్లాలో సీసీ కెమెరాలు ఉండి పనిచేయని సిసి కెమెరాలు విషయంలో మరియు నూతన సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ప్రజలు కూడా ఇంటి ఆవరణలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు జియోట్యాగింగ్ ద్వారా సిద్దిపేట కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానం చేసే తర్వాత హైదరాబాద్ కమాండ్ కంట్రోల్స్ సెంటర్ కు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా షాపుల యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని ఒక కెమెరా రోడ్డు వైపు పెట్టుకోవాలని సూచించారు. వ్యాపారస్తులు ఎన్నో లక్షల డబ్బులు ఖర్చు పెట్టి షాపులు పెడతారు 20 నుండి 30 వేల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగినా దొంగతనం జరిగిన నేరస్తులను పట్టుకోవడం సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఎస్బీ ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, గ్రామ విపిఓ సంపత్ కానిస్టేబుల్, బత్తిని సాయిలు మాజీ సర్పంచ్ పోతారం ఎస్,మాజీ ఎంపీటీసీ, మాజీ ఎంపీటీసీ హరిబాబు మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, బొమ్మగాని రాజ్ కుమార్,కొండల్ రెడ్డి,కిరణ్ రెడ్డి గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక పరిస్థితి ఆరోగ్య పరిస్థితితో ఈశ్వరోజు రాజు చారి కన్నుమూత

**ఈ చావుకు కారణం మార్వాడి దుకాణాలే.**

**గో బ్యాక్ మార్వాడి అంటు బంధువులు నిరసన.**



వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 22 మేడిపల్లి : మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బుద్ధ నగర్ లో విషాదం కులవృత్తి నమ్ముకుని జీవితం కొనసాగిస్తున్న ఈశ్వరోజు రాజు చారి స్వర్ణకారి వృత్తి పనులు లేకపోవడంతో సంపాదనలేక ఆర్థిక ఇబ్బంది, ఆరోగ్య పరిస్థితితో ఆకస్మిక మరణం చెందాడు. అతని చావుకు గల కారణాలు వారి బంధువులు తెలుపుతూ, గత కొన్ని సంవత్సరాలుగా కులవృత్తి బంగారం పని చేసుకుంటూ జీవితం కొనసాగిస్తున్నాడని, గత మూడు సంవత్సరాలుగా పనులు లేకపోవడంతో గల్లీ గల్లీకి మార్వాడి దుకాణాలు ఏర్పడడంతో పనులు లేక గిరాకీలు చాలా తగ్గాయని కులవృత్తిని నమ్ముకొని ఉన్న ఇతను వేరే వ్యాపారం తెలవక మనోవేదన గురై మానసికంగా కృంగిపోయి చనిపోయాడని బంధువులు తెలిపారు. ఈ చావుకు మార్వాడి వ్యాపారస్తుల వల్లే స్వర్ణకార వృత్తి నీ నమ్ముకున్న రాజు చారి చనిపోవడం పై బంధువులు తీవ్ర ఆవేదన, నిరసన వ్యక్తం చేశారు.

# హుస్నాబాద్‌లో పండగలా పనుల జాతర - 2025 కార్యక్రమం

**హుస్నాబాద్ ను విద్యా ,వైద్యం, వ్యవసాయం, ఉపాధి కల్పన తో పాటు అన్ని రంగాల్లో ముందుంచుతాం..**

**గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే బాధ్యత నాది భూసేకరణ వేగవంతంగా పూర్తి చేస్తున్నాం**

**పనుల జాతర లో బాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో వివిధ మండలాల్లో 13.24 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం %ు% శంకుస్థాపన కార్యక్రమం**

**హుస్నాబాద్ లో అభివృద్ధి కార్యక్రమాల పై సుడిగాలి పర్యటన లో మంత్రి పొన్నం ప్రభాకర్**



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 22 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం లో ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర - 2025 కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం %ు% శంకుస్థాపనల కోసం నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో మల్లారంలో అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేసి ,వీర్లగడ్డ తండాలో లో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.

అనంతరం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో కట్కూర్ లో అంగన్ వాడి భవనాన్ని,గొల్ల కుంట లో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి , అక్కన్నపేట మండల కేంద్రం లో అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. అక్కన్నపేట మండల కేంద్రంలో యూరియా కేంద్రాన్ని పరిశీలించారు. రైతులకు ఎరువులు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. యూరియా కేంద్ర ప్రభుత్వం సరైన విధంగా సరఫరా చేయకపోవడం వల్ల రాష్ట్రంలో ఎరువుల కొరత ఏర్పడిందని ఇప్పటిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని యూరియా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. అనంతరం కేశనాయక్ తండా లో గ్రామపంచాయతీ భవనానికి, అంగన్వాడి భవనానికి శంకుస్థాపన , కుందనవానిపల్లి లో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేసి, గండిపల్లి లో గ్రామపంచాయతీ భవనాన్నీ ప్రారంభించారు. మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశారు.రామవరంలో అంగన్వాడి భవనానికి , నందారం లో అంగన్వాడి భవనానికి, మల్ చెరువు తండా లో అంగన్వాడి భవనానికి, ఇప్పలపల్లి లో జడ్పీ రోడ్డుకు,గోవర్ధనగిరి లో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేశారు.

సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో బస్వాపూర్ లో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేసి ,ఆరెపల్లెలో గ్రామపంచాయతీ భవనాన్నీ ప్రారంభించారు.అనంతరం తీగలకుంటపల్లె లో తీగలకుంటపల్లి నుండి శ్రీరాములపల్లి వరకు 1.5 కోట్ల రూపాయలతో నిర్మించబోయే బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. మహమ్మదాపూర్ లో 20 లక్షల రూపాయల వ్యయంతో గ్రామపంచాయతీ భవనానికి ,ఉమ్మాపూర్ లో 12 లక్షల రూపాయల వ్యయంతో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేశారు. నాగారం నుండి మహమ్మదాపూర్ వరకు నిర్మించబోయే రోడ్డుకు 2.77 కోట్ల రూపాయలతో శంకుస్థాపన చేశారు.మీర్జాపూర్ లో 2.0 కోట్ల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ ప్రారంభించి వైద్య పరీక్షలు చేసుకున్నారు. హాస్పిటల్ ను పరిశీలించారు. మాలపల్లి లో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేశారు.

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సీతారాంపూర్ లో సీతారాంపూర్ నుండి పర్లపేల్లి వరకు నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. సుందరగిరిలో ఎస్సీ కాలనీలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.మొత్తం 13.24 కోట్ల రూపాయల తో అభివృద్ధి కార్యక్రమాలు జరగగా.. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న మూడు జిల్లాల పరిధిలో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాల్లో రూ. 6.04 కోట్లు రూపాయలు ,కరీంనగర్ జిల్లా చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో రూ. 4.90 కోట్ల రూపాయలు,హనుమకొండ జిల్లా ఎల్క తుర్తి, భీమదేవరపల్లి మండలాల్లో రూ. 2.30 కోట్ల రూపాయల తో ప్రారంభోత్సవాలు %ు% శంకుస్థాపనలు జరిగాయి.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,సన్న బియ్యం పంపిణీ,సన్న వడ్ల కి 500 బోనస్ ,కొత్త రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇళ్లు పథకాలు ప్రభుత్వం అమలు చేసిందని ఇందిరమ్మ ఇళ్లు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల భూసేకరణ జరుగుతుందని హుస్నాబాద్ నియోజకవర్గానికి సాగు నీరు అందించే బాధ్యత తనదని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. హుస్నాబాద్ నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో సిద్దిపేట ,కరీంనగర్ జిల్లాల కలెక్టర్లు హైమావతి ,పమేలా సత్పతి,అడిషనల్ కలెక్టర్ లు గరిమ అగర్వాల్,తానాజీ, ఇతర అధికారులు మార్కెట్ కమిటీ చైర్మన్ లు ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాలలో ముందుండాలి: ఎమ్మెల్యే గండ్ర




శాయంపేట (వాయిస్ టుడే): నేటి విద్యార్థులే భావితరాలకు స్ఫూర్తి అని,రాష్ట్రములో విద్యావ్యవస్థను మెరుగుపర్చేందుకు ప్రజా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుంటుందని గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థులను సాంకేతిక రంగంలో ప్రోత్సహించడానికి ఎల్లవేళలా కృషి చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రం లోని మహాత్మా జ్యోతి భాపులే బాలుర గురుకులంలో 20 లక్షల నిధులతో కొత్తగా నిర్మించిన సి. సి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు.అనంతరం జరిగిన వన మహోత్సవం లో పాల్గొని మొక్కలు నాటారు.రాబోయే కాలంలో నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల సైతం ఏర్పాటు చేస్తున్నామని, ప్రజా ప్రభుత్వం విద్యా శాఖపై ప్రత్యేక దృష్టి తీసుకుంటుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్ లో ముందడుగు వేయాలని,గత బి ఆర్ యస్ ప్రభుత్వం గ్రామాలకు నిధులు కేటాయించకుండా పాలనను నిర్వీర్యం చేసిందని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ప్రతి గ్రామం పై ప్రత్యేక చొరవ తీసుకొని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం శాయంపేట గ్రామ పంచాయతీ ఆవరణలో స్వచ్ఛ భారత్ మిషన్ నిధులు 3 లక్షలతో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మారపల్లి రవీందర్,భాస్కర్, కుమారస్వామి మరియు ప్రభుత్వ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియా రైతులకు సరిపడా అందించాలని టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

**రైతులకు యూరియా అందించడం ప్రభుత్వం విఫలం.**

**రైతులకు యూరియా అందించలేని ప్రభుత్వం గద్దె దిగాలి**

**కాంగ్రెస్ ప్రభుత్వం బి ఆర్ యస్ పార్టీని విమర్శించడం మానుకోవాలి....**




వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 22 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు యూరియా కోసం ధర్నా కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. రైతులకు సకాలంలో సరిపడే యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది అని బి ఆర్ యస్ పార్టీ నాయకులు విమర్శించారు ఈ రోజున హుస్నాబాద్ పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తా లో బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమం లో నాయకులు మాట్లాడుతూ దాదాపు నెలరోజుల ను%శీ%డి రైతులు ప్రతి రోజు తెల్లవారుజామునే ను%శీ%చ్చే ఎరువుల దుకాణాల చుట్టూ పట్టా పాసు బుక్ లను పట్టుకొని తిరిగిన ఒక్క యూరియా బస్తా దొరకడానికి ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వమే యూరియా కోరుత లేదు అని ప్రకటన చేస్తుంది కోరుత లేకుంటే రోజు రైతులు పంట పనులు వదులుకోని ఎందుకు ఎరువుల దుకాణం ల చుట్టూ తిరుగుతారు అని ప్రశ్నినిస్తున్నాం లేకుంటే బి ఆర్ యస్ పార్టీ నాయకులే రైతులను రెచ్చకొడుతున్నారు అని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదురుదాడి చేస్తున్నారు ఎరువుల కోరుత విషయం లో అసలు వాస్తవాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం దగ్గర ఇంటిలిజెన్సీ వ్యవస్థ ను%శీ%డి సమాచారం తెలుసు కోవడానికి అవకాశం ఉంది కదా అయినా ప్రభుత్వం అన్ని వాస్తవాలు తెలిసిన కుడా ప్రతి పక్షాపార్టీ ల పై విమర్శలకు దిగుతుంది రాష్ట్ర వ్యవసాయ శాఖ మా మంత్రి తుమ్మల నాగేశ్వరావు రైతులకు యూరియా అందించడం విఫలం చెంది బి ఆర్ యస్ పార్టీ అనవసరపు ఆరోపణలు చేస్తున్నారు మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు చేసిన వాక్యాలను ఖండిస్తున్నాం హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే మంత్రి వర్యులు పోన్న%శీ% ప్రభాకర్ హుస్నాబాద్ ప్రాంతం లో రైతుల ఇబ్బందులు పట్టించుకొనే పరిస్థితిలో లేరు పైగా బి ఆర్ యస్ పార్టీ పై విమర్శలు చేస్తారు హుస్నాబాద్ ప్రాంతానికి సరి పడే యూరియా ఎందుకు తీసుక వస్తాలేరు అని ప్రశ్నినిస్తున్నాం కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైన బి ఆర్ యస్ పార్టీ పై అనవసరం విమర్శలు మానుకొని రైతులకు సరి పడే యూరియా అందించాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షం లో రైతులకు అండగా బి ఆర్ యస్ పార్టీ నిలపడి పోరాటం చేస్తుంది అని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమం లో బి అర్ యస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అన్వర్ పాషా నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ వెంకట్రామ్ రెడ్డి ఎడబోయిన తిరుపతి రెడ్డి బద్దిపడే రాజీ రెడ్డి బొజ్జ హరీష్ గుళ్ళ రాజు పాకల శ్యామ్ సుందర్ గౌడ్ వాల నవీన్ పేరుక భాగ్య రెడ్డి బొల్లి శ్రీనివాస్ అలమల్ల ప్రభాకర్ రెడ్డి గడ్డం సదానందం మేకల వికాస్ యాదవ్ భూక్యా రాజు నాయకక్ జెరిపోతుల సునీత మడప ప్రభాకర్ రెడ్డి మలికిరెడ్డి మోహన్ రెడ్డి బూర వెంకన్న గౌడ్ అంజయ్య థామస్ గడిపే కొమురయ్య క%శీ%దికురి సతీష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.